ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

మంగళవారం | 28-07- 2026 | సంపుటి: 17, సంచిక: 115, | నిజామాబాద్, | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



## హైడ్రా కమిషనర్‌కు

# బిగ్ షాక్

## పదవి నుండి తొలగించాలని హైకోర్టు ఆదేశం

- హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణలు
- 63 కోర్టు ధిక్కరణ కేసులపై హైకోర్టు ఆగ్రహం
- వరస వివాదాలతో హైకోర్టు కీలక నిర్ణయం
- వీరంగం చాలంటూ తెలంగాణ హైకోర్టు సంచలన ఆదేశాలు



హైదరాబాద్, జూలై 27 (ప్రజాకలం) :

హైడ్రా కమిషనర్, సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించిన కోర్టు ధిక్కరణ పిటిషన్ విచారణలో భాగంగా సోమవారం హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తక్షణమే తప్పించాలని, ఆయన స్థానంలో ఐజీ స్థాయి అర్హత కలిగిన అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజుకు ధర్మాసనం ఆదేశాలు జారీచేసింది. ఒకే అధికారిపై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉండటం అత్యంత ఆందోళనకరమని కోర్టు వ్యాఖ్యానించింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్లు 1, 2లో ఉన్న 40 ఎకరాల భూమికి సంబంధించిన వివాదంలో హైకోర్టు, సుప్రీంకోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ హైడ్రా అధికారులు

తరువాయి 2వ పేజీలో...

## విద్యార్థుల భవిష్యత్తే

# రాష్ట్ర భవిష్యత్తు

### రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

**ఉచితాలు కావు.ప్రజా పెట్టుబడులు - అర్థాకలితో ఏ బిడ్డ బడికి వెళ్లొద్దు**
**సానబెట్టిన వజ్రాల్లా మానవ వనరులు - పాలన అంటే పెత్తనం కాదు..సమాజ హితం**
**'పీపుల్స్ మార్ట్' నుంచే ప్రజాహిత ఇందిరమ్మ పథకాలు**
**మధిర లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం**

ఖమ్మం/మధిర, జూలై 27(ప్రజా కలం న్యూస్ )

ఉచిత పథకాలు అనేవి ఈ రాష్ట్ర ప్రజలపై ప్రభుత్వం పెట్టే పెట్టుబడి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టంగా ప్రకటించారు. మిడిమిడి జ్ఞానంతో తెలిసి తెలియక చాలామంది ఉచిత పథకాల పైన విమర్శ చేస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పరిశ్రమలు ప్రాజెక్టులు ఇతర అనేక అంశాలపై ప్రభుత్వం పెట్టుబడి పెట్టినట్లుగానే పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలు సహా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరి పైన ప్రభుత్వం పెట్టుబడి పెడుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడి ఫలితాలు ప్రజలు అభివృద్ధి చెంది ఆర్థికంగా, సామాజికంగా ముందుకు వెళ్లేందుకు దోహదం చేసేవిగా ఉంటాయని ఆయన అన్నారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పోషకాహార అల్పాహారాన్ని అందించే సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ సెంటర్ ను డిప్యూటీ సీఎం సోమవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ,

తరువాయి 2వ పేజీలో...




## కలం కౌంటర్




# పదేళ్ల కేసీఆర్ పాలనలో నష్టాల్లో సింగరేణి

## సింగరేణి నష్టాలకు బీఆర్ఎస్, కాంగ్రెస్సే కారణం

**కేసీఆర్ సింగరేణి ఆదాయానికి గండి కొట్టారు**
**పబ్లిక్ పరీక్షల అక్రమాల నిరోధక బిల్లుకు కాంగ్రెస్ సహకరిస్తలేదు**
**పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేస్తారా? : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**



హైదరాబాద్, జూలై 27 (ప్రజాకలం) :

ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ సైడ్ ఎక్స్‌టెన్షన్ సింరేణికి రావాలనేదే తమ తాపత్రయమని, ఈ టెండర్ల నుంచి జెన్‌కో వెనక్కు తగ్గి సింగరేణికి ఇచ్చేలా చొరవ తీసుకోవాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన పబ్లిక్ పరీక్షల అక్రమాల నిరోధక బిలు-2026కు ప్రతిపక్షం సహకరించడం లేదని విమర్శించారు. దేశం ఏమైనా పర్వాలేదు, మోదీని గద్దె దించి నెహ్రూ కుటుంబాన్ని ఎక్కించాలనే అహంకారం కాంగ్రెస్‌దని మండిపడ్డారు. తన హయాంలో పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారు. సోమవారం ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిని బంగారు బాతుగా మార్చుకున్నాయని, పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ కొత్త బ్లాకులు తీసుకోకుండా.. వచ్చే ఆదాయానికి గండికొట్టిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా సింగరేణి పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదన్నారు. ఈ రెండు పార్టీల పాపం కారణంగా సింగరేణికి రూ.54 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని, దేశంలో ఏ ప్రభుత్వరంగ సంస్థకూ ఇంతపెద్ద ఎత్తున బకాయిలు లేవన్నారు. బోర్డ్ ఫర్ ఇండస్ట్రియల్ అండ్ ఫైనాన్షియల్ రీకన్స్ట్రక్షన్‌లో కూరుకుపోయిన సింగరేణికి వాజ్‌పేయి ప్రభుత్వం రూ.684 కోట్ల అప్పుపై మారటోరియం విధించిందని, సింగరేణి అభివృద్ధికి అదనంగా రూ.525 కోట్ల ఆర్థిక సహకారం అందించిందన్నారు. 2014లో కేసీఆర్ మొండి వైఖరితో సింగరేణి వ్యతిరేక విధానాలను అవలంబించి, కేసీఆర్ ప్రభుత్వం నాడు వేలంలో పాల్గొనలేదని గుర్తు చేశారు. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌ను 2015లో సింగరేణికి విద్యుదుత్పత్తి కోసం మోదీ సర్కారు కేటాయించిందలిచినా కేసీఆర్ ఏమాత్రం దీన్ని పట్టించుకోలేదని, ఒడిశా ముఖ్యమంత్రితో కనీసం మాట్లాడలేదని విమర్శించారు. ఒడిశాలో బీజేపీ అధికారంలోకి వచ్చాక అన్ని అనుమతులు ఇప్పించి 2024లో ప్రొడక్షన్ ప్రారంభించుకున్నామని వెల్లడించారు. దీనిపై మంత్రులు గొడవపడి నైని బ్లాక్ విషయంలో రోడ్డుకెక్కిన సంగతి తెలిసిందే అన్నారు. తాడిచెర్ల -2 బొగ్గు బ్లాక్ కేటాయింపులో ఉన్న న్యాయపరమైన అంశాలను పరిష్కరించి సింగరేణికి వచ్చేలా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుందని గుర్తు చేశారు.

**పీకేఓసీ సైడ్ ఎక్స్‌టెన్షన్**

ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సమీపంలోని పీకేఓసీ (ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్) -డిప్ ఎక్స్‌టెన్షన్‌ను

తరువాయి 2వ పేజీలో...

## పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి లోక్ సభలో అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన కేంద్ర మంత్రి**



ఖమ్మం జులై 27(ప్రజా కలం న్యూస్ )

దేశ పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధిని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందని.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం లోక్ సభలో ప్రశ్నించారు. దేశంలోని ప్రధాన పర్యాటక ప్రాంతాలైన హిల్ స్టేషన్లు, తీర ప్రాంతాలు, పుణ్యక్షేత్రాలపై ఎలాంటి దృష్టి పెట్టారో వివరాలు తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. మౌలిక సదుపాయాల కల్పన, నీటి కొరత వంటి

తరువాయి 2వ పేజీలో...

## పరిశ్రమల్లో పని ఇతర రాష్ట్రాల వారికే

# పరిమితమా..?

## స్థానిక పరిశ్రమల్లో స్థానికేతరులదే పై చేయ్..!

**స్థానికుల ఉపాధిని పట్టించుకోని పరిశ్రమల స్థానిక కాంట్రాక్టర్లు..!**
**పని వారికి... పరిశ్రమ వ్యర్థాలు మాకా? - నిలదీస్తున్న స్థానిక నిరుద్యోగ యువత**
**పాలకులకు పట్టింపు లేదంటున్న జనం**
**మారాల్సింది ఎవరు..! మేల్కోవాల్సింది ఇంకెవరు?**



షాద్ నగర్ జులై 27 ప్రజా కలం ప్రతినిధి :

ఎన్నో ఏళ్ల పాటు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో స్థానికులు నేడు స్థానికేతరులవుతున్నారు..! ఇతర రాష్ట్రాల వారికీ ప్రజా ప్రతినిధులు స్థానికంగా ఓటు హక్కు కలిపించి,వారిని తెలంగాణ ప్రజలుగా సృష్టిస్తున్నారు, స్థానికంగా నెలకొల్పబడిన వివిధ రకాల పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కలిపిస్తూ వారికీ అండగా నిలుస్తున్నారు స్థానికంగా పుట్టి పెరిగిన స్థానిక నిరీద్యోగ యూవతకు పని దొరక్క అవస్థలు పడుతున్నా లోకల్ అని తెలిస్తే చాలు తమకు మొహం మీదనే పని ఇవ్వమంటూ తెగేసి చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నైపుణ్యం ఉన్నా లేకున్నా తెలంగాణవాసికి పని చేతకాదు అన్న ముద్ర వేసేస్తున్నారని మండిపడుతున్నారు స్థానికుల కంటే ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, మహారాష్ట్ర, బీహార్, వెస్ట్ బెంగాల్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్,తదితర రాష్ట్రాల కార్మికులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ తమను చులకనగా చూస్తున్నారని స్థానిక జనం వాపోతున్నారు.

**అన్ని రంగాల్లో.. ఇంటా బయట అంతట ఇతర రాష్టాలవారే ..!**

పరిశ్రమలతో పాటు వివిధ రకాల వ్యాపార వాణిజ్య సముదాయాల్లో, వ్యవసాయ, ఇటుక బట్టీల వ్యాపారంలో చివరికి పాలు పిండే జీతగాడు కూడా ఇతర రాష్ట్రాలకు చెందిన వారే దర్శనమిస్తున్నారు. ఆడా ఈడ ఇంట బయట అంతా నాన్ లోకల్ కార్మికులే కనిపిస్తున్నారు. పరిశ్రమలు, వ్యాపార వర్గాల్లో ఉన్న వ్యాపారులు కూడా తెలంగాణ యువత పనితనాన్ని ఇతర కార్మికుల పనితనాన్ని సరిపోల్చుకుంటున్నారు. స్థానిక యువతకు పనిచేయడం చేతకాదని, సమయం వృధా చేస్తారని, చేయాల్సిన పని అంత త్వరగా పూర్తి చేయరని, పైగా విశ్రాంతి తీసుకునే ధోరణి, ప్రశ్నించడం, నిరసనలకు దిగడం, ఆందోళనలు చేయడం తదితర వాటికి

తరువాయి 2వ పేజీలో...

# పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మ

## -జూరాలకు 27.200 క్యూసెక్కుల భారీ వరద

ప్రజా కలం జూలై 27 (గద్వాల ప్రతినిధి)

ఎగువ ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల కృష్ణానది ఉధృతంగా ప్రవహిస్తూ తెలంగాణ సరిహద్దుల్లో పరవళ్ళు తొక్కుతోంది. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి భారీగా వరద నీటిని దిగువకు విడుదల చేయడంతో, తెలంగాణలో కృష్ణా నదిపై ఉన్న మొదటి ప్రధాన ప్రాజెక్టు అయిన ప్రియదర్శిని జూరాల జలాశయానికి వరద పోటెత్తింది. తాజా సమాచారం



ప్రకారం, జూరాల ప్రాజెక్టులోకి 27.200 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదవుతోంది. వరద ప్రవాహం నిరంతరాయంగా వస్తుండడంతో జలాశయం ప్రస్తుత నీటి నిల్వ

తరువాయి 2వ పేజీలో...

## చెరువులు మురుగు నీటితో కలుషితం కాకుండా

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణాలు

### అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు పురోగతి పరిశీలించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, జూలై 27(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలో అమృత్ 2.0 పథకం ద్వారా 100 కోట్ల నిధులతో నిర్మాణంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల పురోగతి రాష్ట్ర వ్యవసాయ,

2లో...

## విద్యార్థుల భవిష్యత్తే

# రాష్ట్ర భవిష్యత్తు

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రంలో పుట్టిన ఏ బిడ్డ కూడా అర్థాకలితో పాఠశాలకు వెళ్లకూడదన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన ఆశయమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల శారీరక, మానసిక వికాసం కోసం ఉదయమే రుచికరమైన, శుచి–శుభ్రతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. బడ్జెట్‌లో ప్రకటించిన విధంగానే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత అల్పాహార పథకాన్ని మధిర నియోజకవర్గంలో ప్రారంభించినట్లు చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ఏ బిడ్డ కూడాఅర్థాకలితో పాఠశాలకు వెళ్లకూడదు.. ఇక్కడ పుట్టిన ప్రతి బిడ్డ.. రాష్ట్ర భవిష్యత్తు అని ఆయన అన్నారు. వారి భవిష్యత్తే మన భవిష్యత్తు.అటువంటి బిడ్డల భవిష్యత్తు కోసం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంతృప్తికరంగాఉదయం పూట బ్రేక్ ఫాస్ట్ చేసి చదువుకోవాలని అన్నారు. రుచికరమైన, శుచి శుభ్రతతో కూడిన న్యూట్రిషియస్ ఫుడ్ ని మనం అందించాలని చెప్పిఈ క్యాబినెట్ చేసిన నిర్ణయం మేరకు బడ్జెట్లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ,అర్థాకలితో పాఠశాలకు వచ్చి అధ్యాపకులు చెప్పే పాఠాలను సరిగ్గా వినలేక, ఆకలితో సతమతమవుతూ చదువు మీద దృష్టి పెట్టలేని పరిస్థితి ఏ విద్యార్థికి రాకూడదనే ఆలోచనతో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. మానవ వనరులు
మన రాష్ట్ర సంపదని, ఏ రాష్ట్ర అభివృద్ధికైనా సహజ వనరులు ఎంత అవసరమో.. సమర్థవంతమైన మానవ వనరులు కూడా అంతే అవసరమని భట్టి విక్రమార్క నొక్కి వక్కాణించారు. అత్యంత ప్రతిభావంతులుగా తయారైనటువంటి మానవ వనరులు ఉన్నటువంటి రాష్ట్రం గాని, దేశం గాని ప్రపంచంలో అత్యంత శక్తివంతంగా మారుతుందని ఆయన అన్నారు.
రాష్ట్రానికే కాదు దేశానికి,ప్రపంచానికి కూడా దశా దిశా నిర్దేశం చేయగలిగినటువంటి మానవ వనరుల్ని సానబెట్టిన వజ్రాల్లాగా ప్రపంచం మీదికి మనం వదిలిపెట్టగలగాలని, అటువంటి వజ్రాల్ని తయారు చేసుకోవాల్సిన తరుణంలో మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ పథకాన్నిరాష్ట్రవ్యాప్తంగా మొదలుపెట్టే కార్యక్రమానికి నాంది పలికామని అన్నారు.
రాష్ట్ర వ్యాప్తంగా 27 లక్షల మంది విద్యార్థులకి ఒకటే సమయానికి వేడిగా అల్పాహారం అందించడం అంటే ఇది ఒక చారిత్రాత్మకమైన నిర్ణయమని, ఈ దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లెక్కించాల్సిన అంశమని అన్నారు. సాధారణంగా ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలకు సమయానికి టిఫిన్ కట్టడమే తల్లిదండ్రులకు కష్టంగా మారిన రోజులివి. అలాంటిది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 20 లక్షల మంది, రెసిడెన్షియల్ స్కూళ్లలోని 7 లక్షల మంది పిల్లలతో కలిపి మొత్తం 27 లక్షల మందికి ఒకే సమయానికి వేడివేడిగా అల్పాహారం అందించడం దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన అంశమని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనూ, ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున అల్పాహారం అందించే వ్యవస్థ లేదని ఆయన పేర్కొన్నారు. సంకల్పం మంచిదైతే భగవంతుని ఆశీస్సులు ఉంటాయని, అందుకే సాధ్యం కాదనుకున్న ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రభుత్వం సాధ్యం చేసి చూపిందని డిప్యూటీ సీఎం హర్షం వ్యక్తం చేశారు.హరే కృష్ణ మిషన్ భాగస్వామ్యంతో పకడ్బందీగా, అత్యంత శుభ్రమైన వాతావరణంలో మెకనైజ్డ్ కిచెన్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం మధిరలోని తాత్కాలిక సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా 16 మండలాల స్కూళ్లకు వాహనాల్లో అల్పాహారం అందిస్తున్నామని అన్నారు. రాబోయే 3 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా శాశ్వత కిచెన్ నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారాన్ని అందించను న్నట్లు భట్టి విక్రమార్క చెప్పారు. పిల్లలకు అందించే అల్పాహారంతో పాటు పౌష్టికాహారంకోసం వారానికి 3 రోజులు పాలు, మరో 3 రోజులు రాగి జావను ప్రత్యేకంగా అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.
బడి పిల్లలతో కలిసి భోజనం చేయడం తన రాజకీయ జీవితంలో ఎన్నడూ లేనంత తృప్తిని ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.
పాలన అంటే ఒక హోదా కాదు. అధికారం అంటే పెత్తనం చలాయించడం కాదు. అధికారమన్నా, పాలనన్నా
ఉన్న వనరుల్ని పోగేసి సమాజ హితం కోసం ప్రణాళికలు తయారు చేయడం.. వారి అభివృద్ధి కోసం పునాదులు వేయాలని ఆలోచనతో ముందుకు సాగాలని అన్నారు.
అందులో భాగంగానే ఈరోజు
రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని వాపైకోసం రూ 5 లక్షలతో ఒక్కొక్క ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతుందన్నారు. గృహ ప్రవేశానికి మనం వెళ్లినప్పుడు ఆ పేదవాళ్ల కళ్లల్లో ఆనందం చూస్తే.. ఇది కదా పాలన అనే అనుభూతి కలుగుతోంది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేసిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలను కళ్లారా చూశానని భట్టి విక్రమార్క చెప్పారు. ఈ సమయంలో బడుల దుస్థితి, నిరుద్యోగుల ఆవేదన, ఇల్లు లేని పేదల బాధలను విన్నానని చెప్పారు. ఆనాడే నా మనసులో రూపుదిద్దుకున్న ఆలోచనలే నేడు ఒక్కొక్కటిగా పథకాలుగా మారుతున్నాయని భావోద్వేగానికి లోనవుతూ డిప్యూటీ సీఎం తెలిపారు. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు రూ. 22,500 కోట్లతో మొదటి విడతలోనే 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు.
మహాలక్ష్మి పథకంతో సగం జనాభా ఉన్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఆర్థికంగా తోడ్పాటునందిస్తున్నామన్నారు.
మహిళలను కోటీశ్వరులను చేసేందుకు బ్యాంక్ లింకేజీ ద్వారా ఇప్పటికే రూ. 67,000 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నారు.
పేద కుటుంబ వైద్య పరిమితిని ఏకంగా రూ. 10 లక్షలకు పెంచామన్నారు.
కోటి 6 లక్షల కుటుంబాలకు నెలకు మనిషికి 6 కేజీల చొప్పున సన్న బియ్యాన్ని అందిస్తున్నామన్నారు.
కేవలం 9 రోజుల్లోనే రూ. 9,000 కోట్ల నిధులను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని డిప్యూటీ సీఎం వెల్లడించారు.
జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఇది మంచి కార్యక్రమమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు ఆకలితో వస్తే ఏం వింటారనే మధ్యాహ్న భోజనం పథకం వచ్చిందని, దానికి కొనసాగింపుగా అల్పాహార పథకం వచ్చిందన్నారు. ప్రభుత్వ సౌకర్యాలు అందిపుచ్చుకుని పిల్లలు ఉన్నతంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లలకు శారీరక దృఢత్వం వున్నప్పుడు చదువు అబ్బుతుందని అన్నారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి అల్పాహార పథకం దోహదపడుతుందని తెలిపారు. ఇది మంచి కార్యక్రమమని, ఎల్లకాలం కొనసాగాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్సీఅన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యాంగా ఉండాలని ప్రభుత్వం అల్పాహార పథకం అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్, ది అక్షయ పాత్ర ఫౌండేషన్ అధ్యక్షులు సత్య గౌర చంద్ర దాస స్వామిజీ మాట్లాడుతూ, ఇది అద్భుత పథకమని అన్నారు. ప్రతిరోజు విద్యార్థిని పాఠశాలకు రప్పించేలా అల్పాహారం ఉంటుందన్నారు. అల్పాహారం తో పాటు పాలు అందిస్తామని తెలిపారు. అల్పాహారం అందజేసే ప్రక్రియను, సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ పనితీరును ఈ సందర్భంగా స్వామీజీ వివరించారు. ఈ కార్యక్రమంలో సింరేణి సిఎండి బుద్ధప్రకాశ్ జ్యోతి, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సీఈఓ కౌంతేయ స్వామీజీ, కార్పొరేషన్ చైర్మన్లు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వర రావు, డిఇఓ సదానందం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల కేసీఆర్ పాలనలో నష్టాల్లో సింగరేణి

మొదటి పేజీ తరువాయి...

వేలం ప్రక్రియలో అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ బ్లాక్ కూడా సింగరేణికే వచ్చేలా టెండర్లు వేయాలని కార్మిక సంఘాలు కూడా కోరాయన్నారు. తెలంగాణ జెన్‌కో సింగరేణికి పోటీగా టెండర్‌లో పాల్గొన్నదన్నారు. తెలంగాణ జెన్‌కోకు గతంలో తాడిచర్ల-1 క్యాప్టివ్ మైన్‌ను కేటాయిస్తే.. దీన్ని సింగరేణికి ఇవ్వకుండా ప్రైవేటు వ్యక్తులకు బాధ్యతలు అప్పగించిందన్నారు. పీకేవోసీ కూడా సింగరేణికి రావాలనేదే తమ తాపత్రయమని, ఈ టెండర్లనుంచి జెన్‌కో వెనక్కు తగ్గి దీన్ని సింగరేణికి ఇచ్చేలా చొరవతీసుకోవాలని కోరారు. నైని, తాడిచర్ల 2, పీకేవోసీ బ్లాక్‌ల ద్వారా దాదాపు 6,500 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని, సుమారు 830 మిలియన్ టన్నుల బొగ్గు సింగరేణికి ఉత్పత్తి అవుతుందన్నారు. వీటి ద్వారా రూ. లక్షా 95వేల కోట్ల టర్నోవర్ సింగరేణికి వస్తుందన్నారు. 'రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు 40వేల కోట్ల లాభం వస్తుందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని సింగరేణికి ఈ బ్లాక్ కట్టబెట్టాలని, ఈ బ్లాక్ జెన్‌కోకు వెళ్లకుండా నిర్ణయం తీసుకోవాలని రేపు ముఖ్యమంత్రికి ఉత్తరం రాస్తానని' చెప్పారు.

**పార్లమెంటులో సహకరించని కాంగ్రెస్**

కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ పరీక్షల అక్రమాల నిరోధక బిల్లు - పార్లమెంటులో ప్రవేశపెట్టిందని, 2024లోనే ఈ బిల్లును తీసుకొచ్చామని, ఇవాళ దీనిలో మరిన్ని కఠినమైన మార్పులు జోడించిందని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు ఈ బిల్లుకు స్వాగతం పలికి సలహాలు సూచనలు ఇవ్వాల్సిందో పోయి భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. జీఎస్టీ, పెద్దనోట్ల రద్దు, ఆర్టికల్ 370, డిజిటల్ ట్రాన్సాక్షన్, రైతు చట్టాల వంటి ఎన్నో చట్టాలను కాంగ్రెస్, విపక్షాలు అడ్డుకుంటున్నాయని, ఈ బిల్లుకైనా కాంగ్రెస్ పార్టీ సహకరిస్తోందని అనుకుంటే కాంగ్రెస్ తీరు ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు.

కాంగ్రెస్ పార్టీ చరిత్ర మరిచి మాట్లాడుతోందని, తెలంగాణ ఉద్యమంలో.. జై తెలంగాణ అన్న పాపానికి.. 369 మందిని పోలీసు తూటాలతో కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమర్శించారు. మెదక్ జిల్లా సదాశివపేటలో.. ఇలాగే కాల్చి చంపిందని, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ దీనిపై మాట్లాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యపద్ధతిలో వ్యవహరిస్తోందని, రైతు చట్టాల సమయంలోనూ.. రైతులతో మాట్లాడి బిల్లును వెనక్కు తీసుకుందన్నారు. మొన్నటి విద్యార్థుల ఉద్యమంలోనూ సంయమనంతో వ్యవహరించామని, వారితో నిర్మాణాత్మకమైన చర్చలు జరిపామన్నారు. దేశం ఏమైనా పర్వాలేదు.. మోదీ గద్దె దిగాలి, నెహ్రూ కుటుంబం గద్దెనెక్కాలనే అహంకారంతో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని విమర్శించారు.

**పేపర్ లీకులపై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమా?**

రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో క్యాండిల్ ర్యాలీలు చేపట్టడం హాస్యాస్పదమని, విద్యార్థులు తమ ధర్నాను విరమించుకుంటే కాంగ్రెస్ పార్టీ స్వాగతించలేకపోయిందన్నారు. ఇంకా ఇంతకన్నా ఎక్కువ హింస జరగలేదని కాంగ్రెస్ పార్టీ.. రాహుల్ గాంధీ బాధపడుతున్నట్లు అనిపిస్తోందని ఎద్దేవా చేశారు. రాహుల్, రేవంత్, మల్లికార్జున ఖర్గే నీతిసూత్రాలు వల్లెవేస్తున్నారని, కాంగ్రెస్ హయాంలో ఎన్నిసార్లు ప్రశ్నాపత్రాలు లీకయ్యాయో చెప్పగలరా? దీనిపై పార్లమెంటులో చర్చకు సిద్ధమా? బిల్లుపై చర్చలో పాల్గొని.. గొంతు వినిపించే ధైర్యం కూడా కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. కేటీఆర్ ధర్నాచౌక్ లో పేపర్ లీక్ గురించి మాట్లాడటం హాస్యాస్పదమని, ధర్నాచౌక్‌లో నిరసనలపై నిషేధం విధించిన వ్యక్తి ఉద్యమాల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రేవంత్‌రెడ్డి కూడా తమ హయాంలో జరిగిన ప్రశ్నపత్రాల లీక్‌పై బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ప్రియాంక గాంధీ స్వయంగా.. లీకేజీ మామూలే, అశోక్ గెహ్లాట్ ప్రభుత్వంలో జరిగింది సహజమైన విషయమే అని మాట్లాడారని, కానీ ఇవాళ ఆమె పార్లమెంటు లోపలా, బయటా పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టపరిధిలో విదేశాల నుంచి డబ్బులు రావచ్చు... ఇబ్బందిలేదు... కానీ దీన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు.

### చెరువులు మురుగు నీటితో కలుషితం కాకుండా

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణాలు

మొదటి పేజీ తరువాయి...

మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో వరద గండం లేకుండా, చెరువులు మురుగు నీటితో కలుషితం కాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఖానాపురం చెరువు ఎగువనుండి దంసలాపురం చెరువు వరకు ఉన్న అన్ని మునిసిపల్ డ్రైన్ల ద్వారా వచ్చే మురుగు నీరు వరద కాలువ ద్వారా చెరువులను చేరి కలుషితం చేయడంతో ధాంసాలాపురం చెరువులో చేపలు చనిపోతున్నాయి. అన్ని మురుగు నీటి డ్రెయిన్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ తో అనుసంధానం చేసి మురుగు నీటి శుద్ధి కేంద్రానికి తరలించి శుద్ధి చేస్తారు. శుద్ధి చేసిన నీరు పునర్వినియోగం చేయగా మిగిలిన నీరు చెరువులోకి చేరుతుంది. గడిచిన సంవత్సరాలలో ఖానాపురం చెరువు అలుగు వరద పోటెత్తగా అనేక డివిజన్లు ముంపుకు గురయ్యాయని మంత్రి అన్నారు. నగరంలో వర్షాల వరద నీటిని తరలించేందుకు 250 కోట్లతో వరద నీటి కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. వాకర్స్ కి ఆరోగ్యం మరియు ఆహ్లాదకరంగా ఉండేందుకు రెండు లకారం చెరువుల మధ్యలో నాలా సుందరీకరణ పనులు త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు ఖమ్మం నగరానికి తాగు నీటి ఎద్దడి లేకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు మంత్రి అన్నారు. కృష్ణా నది నీళ్లు సరఫరా కానీ పక్షంలో గోదావరి నీళ్లను నాగార్జున సాగర్ కెనాల్ కు తరలించి తాగునీటి సమస్యను పరిష్కారం చేయనున్నామన్నారు. గోదావరి జలాలు మున్నేరు వరకు తరలించామని తెలిపారు. ఖమ్మం నగరంలో తాగు నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. 200 కోట్లతో యూఐడీఎఫ్ పథకం ద్వారా తాగునీటి ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి అని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా, 25 మిల్లియన్ లీటర్లతాగు నీటి ట్రీట్మెంట్ ప్లాంట్, 24 కొత్త వాటర్ ట్యాంకులు, 100 కిలోమీటర్ల పైపు లైన్లు, 23,000 కొత్త నల్లా కనెక్షన్లు ఇవ్వబడతాయి, 4 జోన్లలో 24 గంటలు తాగునీటి సరఫరా చేయబడుతుంది, పూర్తి ఆటోమేషన్ విధానంలో యూఐడీఎఫ్ పథకం ద్వారా రక్షిత తాగునీరు సరఫరా చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగు నీటి పథకం , అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, పబ్లిక్ హెల్త్ డిఈ నవీన్ కుమార్, ఏఈలు , నవ్యజ్యోతి, దివ్య మరియు అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మ

మొదటి పేజీ తరువాయి...

7.682 టీఎంసీలకు చేరుకుంది. జూరాల పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా, జలాశయం వేగంగా నిండు తోంది. ఎగువ నుండి వస్తున్న వరదను అంచనా వేస్తూ ప్రస్తుతానికి కేవలం 43 క్యూసెక్కుల నీటిని మాత్రమే దిగువకు వదులుతున్నారు. ఇదే స్థాయిలో వరద ప్రవాహం కొనసాగితే జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండడమే కాకుండా, వచ్చే మూడు రోజుల్లో నే జూరాల జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించే అవకాశం ఉందని జలవనరుల శాఖ అధికారులు వెల్లడించారు. జలాశయం పూర్తిగా నిండిన తర్వాతే ఎత్తిపోతల పథకాలకు, కాల్వలకు నీటిని విడుదల చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఎగువ నుండి వరద ఉదృత్తి మరింత పెరిగే అవకాశం ఉన్నందున నది పరివాహక ప్రాంతంలోని మత్స్యకారులు, ప్రజలు నదిలోకి వెళ్ళవద్దని,అంతా అప్రమత్తంగాఉండాలని అధికారులు, అధికారిక హెచ్చరికలు జారీ చేశారు.

# పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి...

సమస్యల నివారణ బాధ్యత ప్రధానంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల యంత్రాంగాలదేనని మంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టు ప్రతిపాదనలు సమర్పించే సమయంలో పర్యాటక ప్రాంతాల సామర్థ్యాన్ని అంచనా వేయాలని, రాష్ట్రాలను కేంద్రం ప్రోత్సహిస్తోందని, దీనికోసం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలిపారు.

**హోటళ్లకు పర్యావరణ మార్గదర్శకాలు**

స్వచ్ఛంద వర్గీకరణ పథకం కింద 1 నుండి 5-స్టార్ హోటళ్లు మురుగునీటి శుద్ధి మొక్కలు, వర్షపు నీటి సేకరణ, వ్యర్థాల నిర్వహణ, వాయు-నీటి కాలుష్య నివారణ వంటి పర్యావరణహిత పద్ధతులు పాటించేలా మార్గదర్శకాలు జారీ చేశామని పేర్కొన్నారు. పర్యావరణ బాధ్యతను పెంపొందించడానికి 'ట్రావెల్ ఫర్ లైఫ్' కార్యక్రమం
?పర్యాటక వ్యాపార రంగంలో పర్యావరణ బాధ్యతను పెంపొందించడానికి 'ట్రావెల్ ఫర్ లైఫ్' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మంత్రి వెల్లడించారు. తక్కువ ప్రసిద్ధి చెందిన ప్రాంతాలపై అవగాహన కల్పించేందుకు 'దేఖో అప్నా దేశ్' చొరవను క్రియాశీలకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వదేశ్ దర్శన్, స్వదేశ్ దర్శన్ 2.0, సీబీడీడీ, ప్రసాద్ వంటి ప్రతిష్టాత్మక పథకాల ద్వారా పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు, భద్రత, పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తోందని మంత్రి వివరించారు.

# డిపో చౌరస్తాలో రవాణాశాఖ తనిఖీలు

### 23 వాహనాలు సీజ్ - నిబంధనలు పాటించని యజమానులకు జరిమానాలు



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూలై 27 (ప్రజా కలం)

పట్టణంలోని డిపో చౌరస్తా జాతీయ రహదారిపై సోమవారం రవాణాశాఖ అధికారులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టాక్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్ గడువు ముగిసిన 23 వాహనాలను గుర్తించి సీజ్ చేయడంతో పాటు నిబంధనల మేరకు జరిమానాలు విధించారు. వాహన యజమానులు తమ వాహనాలకు సంబంధించిన టాక్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాలు ఎప్పటికప్పుడు చెల్లుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులు సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపితే సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో డీటీఓ సందని, ఎంవీఐలు శ్రీనివాస్ రావు, సాయి చరణ్, రియాజ్‌తో పాటు రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్‌కు బిగ్ షాక్

మొదటి పేజీ తరువాయి...

జోక్యం చేసుకున్నారని ఆరోపిస్తూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా ఫెన్సింగ్ తొలగించారని, మధ్యంతర ఉత్తర్వులను ఉల్లంఘించారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై ఇప్ప టికే 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని ధర్మాసనం ప్రస్తావించిం ది. ఒకే అధికారిపై ఇన్ని కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఎందుకు వచ్చాయని ప్రభుత్వ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించకుండా వ్య వహరించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందా అని నిలదీసింది. సెక్రటరీ హోదాలో ఉన్న ఉన్నతాధికారి కోర్టు ఆదేశాలను పదేపదే ధిక్కరించడం న్యాయపాలన స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేసింది. ప్రతి పౌరుడికి కోర్టు ను ఆశ్రయించే రాజ్యాంగ హక్కు ఉందని, ఆ హక్కును అధికారులు గౌరవించాలని ధర్మాసనం పేర్కొంది.

**కోర్టులపై నాకు సంపూర్ణ విశ్వాసం, అత్యున్నత గౌరవం ఉన్నాయి..**

విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుని పూర్తి స్థాయి అఫిడవిట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు. అనంతరం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అఫిడవిట్ సమర్పిస్తూ కోర్టుకు బేషరతుగా క్షమాపణలు తెలిపారు. దేశ న్యాయవ్యవస్థపై, కోర్టులపై తనకు సం పూర్ణ విశ్వాసం, అత్యున్నత గౌరవం ఉన్నాయని పేర్కొన్నారు. లోతుకుంట సర్వే నంబ ర్లు 1, 2లోని 40 ఎకరాల భూమిలోకి హై డ్రా సిబ్బంది ప్రవేశించలేదని, అక్కడ ఎలాంటి కూల్చివేతలు లేదా ఇతర చర్యలు చేపట్టలేదని అఫిడవిట్‌లో వివరించారు. ఈ వ్యవహారంలో పిటిషనర్ వాస్తవాలను వక్రీకరించి కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని కూడా ఆరోపించారు. ఇప్పటి వరకు జరిగిన పరిణామాలపై బేషరతుగా క్షమాపణలు కోరుతూ, న్యాయస్థానాల పట్ల తమకు ఉన్న గౌరవాన్ని పునరుద్ఘాటించారు. అయితే రంగనాథ్ సమర్పించిన అఫిడవిట్ తో హైకోర్టు సంతృప్తి చెందలేదు. ఇప్పటికే 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు నమోదై ఉండటం సాధారణ విషయం కాదని, ఇది అధికారుల పని తీరుపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. బలగం, భారీ యంత్రాలు ఉన్నాయని ఇష్టారీతిన వ్యవహరిస్తే ఎలా అని ప్రశ్నించింది. ఒకే అధికారి చర్యల కారణంగా కోర్టు ధిక్కరణ కేసులు వరుసగా నమోదవుతుండటం న్యాయపాలనకు మంచిది కాదని పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో అదే అధికారిని అదే పదవిలో కొనసాగించడం సమంజసం కాదని స్పష్టం చేసింది. లోతుకుంట భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు స్టేటస్ కో అమల్లో ఉన్నప్పటికీ మళ్లీ అదే భూమికి సంబంధించి చర్యలు చేపట్టడం ఎలా జరిగిందని కూడా ధర్మాసనం ప్రశ్నించింది. నిబంధనలను, కోర్టు ఉత్తర్వులను పక్కనబెట్టి వ్యవహ రిస్తే ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వా సం దెబ్బతింటుందని పేర్కొంది. రంగనాథ్ హైడ్రా కమిషనర్‌గా కొనసాగితే 'రూల్ ఆఫ్ లా' సూత్రానికే భంగం కలిగే ప్రమాదం ఉం దని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఏవీ రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తక్షణమే తప్పించాలని, ఆయన స్థానంలో ఐజీ స్థాయి అర్హత కలిగిన అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధా న కార్యదర్శికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసిం ది. ఈ ఉత్తర్వులు హైడ్రా వ్యవస్థ పనితీరుతో పాటు కోర్టు ఆదేశాల అమలుపై ప్రభుత్వ వైఖరిపై చర్చకు దారితీసే అవకాశముంది.

# పరిశ్రమల్లో పని ఇతర రాష్ట్రాల వారికే పరిమితమా..?

మొదటి పేజీ తరువాయి...

భయపడే తక్కువ జీతానికి, తక్కువ వేతనానికి ఎక్కువ శ్రమ చేసే ఇతర రాష్ట్రాల కార్మికులను తీసుకురావాల్సి వస్తుందని పలువురు వ్యాపారులు పేర్కొంటున్నారు.

**ఇతర రాష్ట్రాలవారికి పని.. పరిశ్రమ వ్యర్థాలు మాకా? అంటున్న స్థానికులు**

స్థానికంగా అనేక పరిశ్రమలు నెలకొల్పబడినప్పటికీ అందులో ఉపాధి చేసే కార్మికులు మాత్రం స్థానికేతరులేనని వారే 80 నుంచి 90% పని చేస్తున్నారని వాపోతున్నారు. కానీ పరిశ్రమలు విడుదల చేసే కర్బన ఉద్గారాలతో పాటువాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం, జల కాలుష్యం మాత్రం మాకు వదులుతున్నారని మండిపడుతున్నారు. పరిశ్రమల ఏర్పాటు వల్ల స్థానికులకు అనేక రకాలుగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతన్నలకు తీవ్ర నష్టంవాటిల్లుతుందంటున్నారు.పరిశ్రమల వ్యర్థలు రీబోరింగ్ పద్ధతిలో బుగర్భంలోకి పంపగా భూగర్భజలుకలుషితం కావడంతో పాటు పంటల దిగుబడి తగ్గిపోవడం,వ్యర్థాల వల్ల సాగునీరు తాగునీరు కలుషితం అవడం, పశువులు సేవించిఅనారోగ్యాల బారిన పడడం జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనేక రకాల చర్మవ్యాధులు అనారోగ్య సమస్యలకు గురవుతున్నామని బాధపడుతున్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



రుద్రంగి, జూలై 27, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రంగి మండల కేంద్రానికి చెందిన కోల కిషన్ (50) అనారోగ్యంతో మరణించగా ఇట్టి విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ మృతుడి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.. అనంతరం వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట సర్పంచ్ గండి నారాయణ, ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

### 67 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల ప్రతినిధి జూలై 27 (ప్రజాకలం) ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి, సంబంధిత సమస్యలను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ నేరుగా ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిపై విశ్వాసంతో వస్తున్నారని, అందువల్ల అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి, సమగ్ర విచారణ అనంతరం పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉంచకుండా అర్జీలను నిరంతరం సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 67 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని వెంటనే సంబంధిత శాఖలకు పంపించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ్ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మధ్యలో ట్రాలీ వాహనం..

### - ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

మెట్ పల్లి రూరల్, జులై 27:(ప్రజా కలం);మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలోని మెట్ పల్లి–ఆత్మకూరు ప్రధాన రహదారిపై విద్యుత్ శాఖకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్ తరలించే ట్రాలీ వాహనాన్ని నిర్లక్ష్యంగా రోడ్డు మధ్యలో



వదిలేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఇరుకుగా ఉన్న ఈ రహదారిపై ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాల బస్సులు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల అధికంగా రాకపోకలు సాగిస్తుంటాయి. ఇలాంటి సమయంలో రోడ్డు మధ్యలో ట్రాలీ నిలిపివేయడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ప్రయాణికులు ప్రమాదభయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ట్రాలీ వాహనాన్ని అక్కడి నుంచి తొలగించి, భవిష్యత్తులో ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రాజ్యాధికారమే బీసీల ఏకైక లక్ష్యం

### - జిల్లా బీసీ జేఏసీ చైర్ పర్సన్ దాసరి ఉష
### - ఆగస్టు 7న బెంగళూరులో ఓబీసీల 11వ మహాసభ
### - మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన బీసీ నాయకులు

పెద్దపల్లి,జులై 27:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరంలో గల ప్రతిష్టాత్మక జ్ఞాన జ్యోతి ఆడిటోరియంలో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ11వ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా బీసీ జేఏసీ చైర్ పర్సన్ దాసరి ఉష పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ



సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై బీసీ నాయకులతో కలిసి 11వ మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ జేఏసీ చైర్ పర్సన్ దాసరి ఉష మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తలపెట్టబోయే సమగ్ర జనగణనలో బీసీ కులగణనను ప్రత్యేకంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు అమలవుతున్న తరుణంలో,ఆ రిజర్వేషన్లలో బీసీ మహిళలకు కూడా ప్రత్యేక కోటా కల్పించాలని ఆకాంక్షించారు. ఈ దేశంలో సంపదను సృష్టిస్తున్న ఉత్పత్తి కులాలు మనవే,సంపద కూడా మనదేనని స్పష్టం చేసిన ఆమె,కేవలం సంక్షేమ పథకాలే కాకుండా రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ వర్గాలు బలమైన పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఆర్థిక,సామాజిక,రాజకీయ సమానత్వం సాధించినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమని,ఆ దిశగా బీసీలు ఐక్యంగా ముందుకు పయనించాలని ఉద్బోధించారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న,రాష్ట్ర కార్యదర్శి కన్నా రమేష్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాలువ రమేష్,ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మణ్,అధికార ప్రతినిధి కంకటి శ్రీనివాస్,జిల్లా యువజన అధ్యక్షుడు శ్రీధర్,సర్పంచులు పోల్ దాసరి,కలవేని రమేష్ ముదిరాజ్,సాయికుమార్,బీజేపీ సీనియర్ నాయకులు బుర్ల లక్ష్మీనారాయణ,బీసీ జేఏసీ మీడియా ప్రతినిధి అబ్దుల్ మల్లిక్,మండల అధ్యక్ష, కార్యదర్శులు రవి,భూమన్న,బొల్లం భూమేష్,కన్నం శ్రావణ్,వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపల్లి ప్రాజెక్టు నీళ్లతో ఏరువాక..

### వెల్గటూర్ మండలంలో 4,250 ఎకరాలలో వరి

### ప్రాజెక్టు నీళ్లతో మూడు పంటల సాగు - వ్యవసాయ పనులల్లో బిజీ, బిజీగా రైతులు

వెల్గటూర్, జులై 27, ప్రజాకలం ప్రతినిధి : ఒక్కప్పుడు అక్కడి భూములన్నీ ఏ రకమైన పంటలు పండకుండ బీడు భూములుగా నెర్రలు బారీ ఉండేవి. ఇప్పుడు ఎల్లంపల్లి ప్రాజెక్టు పుణ్యమని గోదావరి పరివాహక ప్రాతాలల్లో మూడు కాలాలల్లో పంటలు పడుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం గోదావరి నది పై ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మించ తలపెట్టగా, తెలంగాణ ప్రభుత్వం దాని నిర్మాణాన్ని పూర్తి చేసింది. ఎల్లంపల్లి ప్రాజెక్టు నీళ్లతో వెల్గటూర్ మండలంలోని చెగ్యాం, ముత్తునూర్, మొక్కట్రావుపేట, కోటిలింగాల గ్రామాలతో పాటుగా మండలంలోని పలు గ్రామాలలో పంటలు పండి, అక్కడి రైతులకు సిరులు కురుస్తున్నాయి. ఇక్కడి రైతులు వర్షం పడిన, పడకున్న ఎప్పుడు వ్యవసాయ పనులల్లో నిమగ్నమై ఉంటున్నారు . ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి వారి పొలాల వరకు పైప్ లైన్ ద్వారా నీటిని తరలిస్తూ కాలాలతో పని లేకుండా వరిని సాగు చేస్తున్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు పడక వెల్గటూర్ మండలంలో ఎక్కడ కూడా వరి సాగు జరగడం లేదు. మండలంలోని జగదేవ్ పేట గ్రామంలో గల జంగల్ నాల



ప్రాజెక్టు కింద కొంత మరియు ఎల్లంపల్లి ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలల్లో మాత్రమే వరి పంటల సాగు జోరుగా జరుగుతుంది. వెల్గటూర్ మండలంలోని చెగ్యాం లో 1080, ముత్తునూర్ లో 1100, రాంనూర్ లో 810, మొక్కట్రావుపేటలో 160 ఎకరాలతో పాటుగా, వెల్గటూర్ గ్రామ వరి పరవాహక ప్రాంతాలల్లో 1100 ఎకరాలల్లో వరి పంట సాగు పండుగలా సాగుతుంది. నిత్యం అక్కడి రైతులు వ్యవసాయ పనులల్లో నిమగ్నమై పోతున్నారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాలలో వరి నాటు దశలో ఉండగా, మరికొన్ని ప్రాంతాలలో నాట్లు పూర్తి అయ్యాయి..

# పేదలకు అండగా సీఎం సహాయనిధి

### రూ.6.25 లక్షల చెక్కులు పంపిణీ చేసిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూలై 27 (ప్రజాకలం) పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. సోమవారం తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం సహాయనిధికి సంబంధించిన రూ. 6.25 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా మారిందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం చేయూతనందిస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఖుతుబుద్దీన్ పాషా, టీపీసీసీ ఫిషర్‌మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మల్లాపూర్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొడిమ్యల దీపక్ రాజ్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, ఫిషర్‌మెన్ మండల అధ్యక్షుడు మగ్గిడి నందం, కల్లెడ గంగాధర్, మహబూబ్ ఖాన్, చిలువేరి గంగాధర్, ఎట్టెం మల్లేష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తన మేళా - రైతులకు సువర్ణావకాశం సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్

ఇబ్రహీంపట్నం జూలై 27( ప్రజా కలం ప్రతినిధి )వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచడంతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఈరోజు ఇబ్రహీంపట్నం రైతువేదికలో విత్తన మేళా నిర్వహించడం జరిగింది. ఈ విత్తన మేళా 2026 జూలై 27 నుండి 29 వరకు ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుంచి నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్ మాట్లాడుతూ కందులు, మొక్కజొన్న విత్తనాలు మరియు కూరగాయల నారు,వివిధ రకాల కూరగాయల విత్తనాలు,తెలంగాణ సీడ్ కార్పొరేషన్ ద్వారా మినుములు,పెసర్లు నువ్వులు మరియు నానో యూరియా నానో డి ఏ పి అందుబాటులో ఉన్నాయని , రైతులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని రైతులందరూ విత్తన మేళాకు హాజరై నాణ్యమైన విత్తనాలను పొందడంతో పాటు నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకొని



సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఏలాల వెంకటరెడ్డి. జిల్లాల పవన్,సర్పంచ్ బద్దం గోపి,ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు ఆయా గ్రామాల రైతులు విత్తన డీలర్లు పాల్గొనడం జరిగింది.

# పట్టణ ఆభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దాం



### - ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి,జూలై 27:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి పట్టణ ఆభివృద్ధిని కాంక్షిస్తూ పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలని తెలంగాణ ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా,దేశ రక్షణ వ్యవస్థకు అణుశక్తిని జోడించి,జీవితాంతం భారతమాత సేవకే అంకితమైన మహోన్నత వ్యక్తి,మాజీ రాష్ట్రపతి,భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ప్రభుత్వ విప్ విజయరమణ రావు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సర్వసభ్య సమావేశంలో కౌన్సిలర్లు,వార్డ్ ఆఫీసర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్లు,మెప్మా ఆర్పీలతో ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా గడప గడపకూ తిరిగి అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో చేర్చాలని ఆదేశించారు. అవసరమైన చోట ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరిన ఆయన,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని,తానే స్వయంగా మున్సిపల్ పరిధిలో ఎస్ఐఆర్ కార్యక్రమాల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. ఈ సమావేశం ముగిసిన వెంటనే జెండా చౌరస్తా నుండి మసీదు చౌరస్తా వరకు ఉన్న ప్రధాన రోడ్డును స్థానిక వ్యాపారస్తులతో కలిసి ఆయన పరిశీలించారు. వ్యాపారస్తుల విజ్ఞప్తి మేరకు,300 మీటర్ల ప్రధాన రోడ్డును 55 ఫీట్ల వెడల్పుతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణ పూర్తయిన తర్వాత ఆధునిక హంగులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి,పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్ది వ్యాపారస్తుల వ్యాపారం మరింత మెరుగుపడేలా తగిన చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. ఈ అభివృద్ధి పనులకు వ్యాపార వర్గాలు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,వైస్ చైర్‌పర్సన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ అలీ,పట్టణ కౌన్సిలర్లు,టౌన్ ప్లానింగ్ అధికారులు,వార్డ్ ఆఫీసర్లు,మెప్మా ఆర్పీలు,బూత్ లెవెల్ ఆఫీసర్లు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ లో సీసీ కెమెరాల ఏర్పాటు..



వెల్గటూర్, జులై 27, ప్రజా కలం : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆదేశాల మేరకు, జగిత్యాల డీఎస్పీ పురుషోత్తంరెడ్డి సూచనలతో ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి, వెల్గటూర్ ఎస్సై. ఉదయ్ కుమార్ లు వెల్గటూర్ లో సోమవారం రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరాల నియంత్రణకు పోలీసుశాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని అన్నారు. వెల్గటూర్ లో బాలాజీ కిరాణం యజమాని సహకారంతో, వారి దుకాణం ఎదుట రహదారి స్పష్టంగా కనిపించే విధంగా రెండు నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడమే కాకుండా, నేరాలు జరిగిన సందర్భాల్లో నిందితులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. పోలీసు శాఖ చేపడుతున్న "నేను సైతం" కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి తమ ఇళ్లు, దుకాణాలు, వ్యాపార సంస్థలు మరియు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, నేర రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## వ్యక్తిగత కక్షతో కౌన్సిలర్ వేధింపులు

### చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

జగిత్యాల్ ప్రతినిధి జులై 27 (ప్రజా కలం) : మెట్‌పల్లి మున్సిపాలిటీ 7వ వార్డుకు చెందిన ధ్యావరశెట్టి దీపిక జిల్లా కలెక్టర్‌ను కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 7వ వార్డు కౌన్సిలర్ ధర్మపురి స్వరూప భర్త ధర్మపురి వేణుగోపాల్ తనపై వ్యక్తిగత కక్షతో వ్యవహరిస్తూ పదవిని దుర్వినియోగం చేస్తున్నారని



ఆరోపించారు. తాను గతంలో ఇంటి నిర్మాణం చేపట్టడంతో పాటు సొంత ఖర్చుతో డ్రైనేజీ నిర్మించుకున్నానని, సరైన స్థాయిలో విచారణ నిర్వహించకుండా నోటీసులు జారీ చేశారని తెలిపారు. అంతేకాకుండా తనపై పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయించడం వ్యక్తిగత కక్షలో భాగమేనని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, తనను వేధిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించినట్లు ధ్యావరశెట్టి దీపిక తెలిపారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

### - మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 27 (ప్రజాకలం)

పట్టణంలోని 5వ, 18వ వార్డుల్లో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ, ప్రధాన డ్రైనేజీల్లో పేరుకుపోయే చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని, వార్డుల్లో రోడ్లపై ఉన్న చెత్తను ఆటోల ద్వారా వెంటనే తరలించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, యాంటీ లార్వా స్ప్రే కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని సూచించారు. దోమల నివారణ చర్యలతో పాటు ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాజ్‌కుమార్, ముజీబ్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ఆరుతడి పంటల పై దృష్టి సారించాలి

### - వ్యవసాయ అధికారి సాయికిరణ్ - వెల్గటూర్ లో విత్తన మేళా నిర్వహణ

వెల్గటూర్, జులై 27, ప్రజా కలం ప్రతినిధి : వర్షాబావ పరిస్థితిల దృశ్య వరి విస్తీర్ణం తగ్గించి ఆరు తడి పంటల పై దృష్టి సారించాలని వ్యవసాయ అధికారి సాయికిరన్ రైతులకు తెలిపారు. సోమవారం వెల్గటూర్ లో విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. రైతులకు కంది, పెసర, మొక్కజొన్న, వివిధ రకాల కూరగాయల విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల సాగుకు



ప్రాముఖ్యత ఇవ్వాలని అన్నారు. నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల వినియోగం వల్ల అధిక దిగుబడులు సాధించే అవకాశాలను ఉన్నాయని తెలుపుతూ వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసి ఎస్ చైర్మన్ గోలి రత్నాకర్, కప్పారావుపేట, రాజక్క పల్లి సర్పంచ్ లు పోచయ్య, మల్లేశం, ఉపసర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు గండ్ర ప్రతాప రావు , వ్యవసాయ విస్తరణ అధికారులు రవళి, ఫిర్దోస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, వెల్గటూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్, వెల్గటూర్ మండల విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో సీడ్ మేళా ప్రారంభం




ఎండపల్లి, జూలై 27 : ( ప్రజా కలం ప్రతినిధి )

మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో గొడిశెల్‌పేట్ రైతు వేదిక లో తేదీ 27 సోమవారం రోజు నుండి 29, 2026 వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న సీడ్ మేళాను ఘనంగా ప్రారంభించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందు బాటు లో ఉంచే లక్ష్యంతో ఈ కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహిస్తున్న సీడ్ మేళాలో భాగంగా ఈ కార్య క్రమం జరుగుతోంది. ఎల్ నినో ప్రభావం కారణంగా వరి సాగు స్థానం లో ఆరు తడి పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవస రాన్ని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. ఈ మేళాలో కందులు, పెసర్లు, వివిధ రకాల కూరగాయల విత్తనాలు విక్రయానికి ప్రదర్శించ బడ్డాయి. రైతులు తమ అవసరాలకు అను గుణంగా నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి వాటి సాగు విధానాల పై వ్యవసాయ అధికారుల నుండి సాంకేతిక సలహాలు సూచనలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ ఈ ఓ లు బలిజపల్లి సందీప్, కళ్యాడపు మౌనిక, సుత్రపు లావణ్య, మండల సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. రైతులు సీడ్ మేళాను సద్వినియోగం చేసుకొని ధృవీకరించిన విత్తనాలను కొనుగోలు చేసి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ సూచించారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డి.ఎస్.పి రాములు

ఇబ్రహీంపట్నం జూలై 27

(ప్రజా కలం ప్రతినిధి)వార్షిక తనిఖీలో భాగంగా మెట్ పల్లి డిఎస్పి ఏ రాములు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డు లను పరిశీలించి సిబ్బందికి తగు




సూచనలు చేశారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని,రౌడీలు, సస్పెక్ట్ షీటర్ లపై నిఘా పెట్టీ వారివల్ల శాంతి భద్రతలకు భంగంవాటిల్లకుండాచర్యలు తీసుకోవాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మెట్పల్లి సిఐ బి సురేష్ బాబు,ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్,మల్లాపూర్ ఎస్సై ఏ అనిల్ పాల్గొన్నారు.

ప్రజా కలం
మంగళవారం, జూలై 28, 2026

## విద్యావ్యవస్థలో సంస్కరణలు అవసరం

"ఒక దేశ నాశనానికి అణుబాంబులు కానీ, సుదూర క్షిపణులు కానీ అవసరం లేదు. విద్యా వ్యవస్థ ప్రమాణాలను తగ్గించి, విద్యార్థులను పరీక్షల్లో మోసం చేయడానికి అనుమతిస్తే చాలు.. ఆ దేశం తనంతట తానే కూలిపోతుంది."దక్షిణాఫ్రికాలోని ఒక ప్రముఖ విశ్వవిద్యాలయ ప్రవేశ ద్వారం వద్ద పెద్ద అక్షరాలతో ఈ సత్యం రాసి ఉంటారు. సరిగ్గా ఈ కొటేషన్ మన దేశంలో నేడు చోటుచేసుకుంటున్న పరంపరలకు అద్దం పడుతోంది. దొరికినవాడే దొంగ.. దొరకనంత వరకు అందరూ దొరలే అన్నట్లుగా తయారైంది మన దేశంలోని పోటీ పరీక్షల తీరు. నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ ఉదంతం దేశవ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులలో, వారి తల్లిదండ్రులలో సృష్టించిన ఆగ్రహజ్వాలలు ఇంకా చల్లారలేదు. ప్రశ్నాపత్రం లీక్ అయిందని ఆధారాలతో సహా రుజువు కావడంతో దిద్దుబాటు చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం పరీక్షను రద్దు చేసి, తీవ్ర నిరసనల మధ్య మళ్లీ నిర్వహించింది. అంతవరకు బాగానే ఉంది. కానీ, ఇక్కడ అసలైన ప్రశ్న ఏమిటంటే ఈసారి దొరికింది కాబట్టి లీకేజీ బయటపడింది; మరి దొరకకుండా వెనుక తలకాయలు నడిపిన ముఠాలు, గతంలో జరిగిన పరీక్షల్లో ఎంతటి అక్రమాలకు పాల్పడి ఉంటాయి? భవిష్యత్తులో ఇవి మళ్లీ జరగవని గ్యారెంటీ ఏమిటి?మన విద్యా వ్యవస్థలో పేపర్ లీకేజీలు అనేవి ఒక సాధారణ రుగ్మత గా మారిపోవడం సమగ్ర ప్రజాస్వామ్యానికే పెను ప్రమాద ఘంటిక. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన అత్యున్నత వైద్య విద్యా ప్రవేశ పరీక్ష నీట్ లో చోటుచేసుకున్న అవకతవకలు బయటపడటంతో కేంద్ర ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. కేసు విచారణను సిబిఐ కి అప్పగించడం, దర్యాప్తు సంస్థలు బీహార్, గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో నిందితులను అరెస్ట్ చేయడం, ముఠాల గుట్టు రట్టు చేయడం చరచరా జరిగాయి. హైటెక్ పద్ధతుల్లో వాట్సాప్ గ్రూపులు, సేఫ్ హౌస్‌లలో విద్యార్థులకు సమాధానాలు బట్టీ పట్టించడం వంటి ఘోరాలు వెలుగు చూశాయి. దేశంలో యువతరం రోడ్లపైకి వచ్చింది. లీకేజీల వ్యవస్థపై అసహనం శృతిమించి కాక్రోచ్ పేరుతో సరికొత్త నిరసన ఉద్యమాలు రూపుదిద్దుకున్నాయి. లీకేజీలు, వ్యవస్థాగత లోపాల వల్ల తమ భవిష్యత్తు చీకటిమయమవుతోందన్న ఆవేదన, ఆగ్రహం యువతలో ఏ స్థాయిలో ఉందో ఈ నిరసనల ఉద్ధృతి స్పష్టం చేస్తోంది.మన దేశ పారదర్శకతకు పేపర్ లీకేజీలు కొత్తేమీ కావు. దశాబ్దాల చరిత్రను తిరగేస్తే, ప్రతిష్టాత్మక కేంద్ర, రాష్ట్ర స్థాయి పరీక్షల్లో ఎన్నో సార్లు లీకేజీ ఘటనలు వెలుగు చూశాయి. బయటపడి, రగడ తీవ్రమైనప్పుడు మాత్రమే ప్రభుత్వాలు రద్దు నిర్ణయాలు తీసుకున్నాయి. సమాజం దృష్టికి రాని, ఆధారాలు దొరకని ఎన్నో సందర్భాల్లో అక్రమార్కులు అత్యున్నత ర్యాంకులు పొంది వ్యవస్థలోకి ప్రవేశించి ఉంటారనడంలో ఎలాంటి సందేహమూ లేదు. దీనివల్ల రాత్రింబవళ్లు కష్టపడి చదివిన నిజమైన ప్రతిభావంతులు, నిరుపేద విద్యార్థులు శాశ్వతంగా తమ అవకాశాలను కోల్పోయారు. గతంలో జరిగిన నష్టాన్ని ఇప్పుడు పునరుద్ధరించలేకపోవచ్చు, కానీ భవిష్యత్తు తరాల భవితవ్యాన్ని రక్షించడానికి శాశ్వత, కఠిన కట్టడి చర్యలు వంద శాతం అవసరం. ఎప్పటికప్పుడు తాత్కాలిక ఉపశమనాలు లేదా చిన్నచిన్న కమిటీలతో సరిపెడుతున్న పాలకులు, ఈ వ్యవస్థాగత చీడను తుడిచిపెట్టే శాశ్వత పరిష్కారాల వైపు అడుగులు వేయకపోవడమే అసలు విషాదం. పేపర్ లీకేజీల మహమ్మారి కేంద్ర పరిధిలోని పరీక్షలకే పరిమితం కాలేదు. తెలుగు రాష్ట్రాల్లో వైఫల్యాలు అనేకమంది అభ్యర్థుల జీవితాలను బుగ్గిపాలు చేశాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి ఎంసెట్ లీకేజీలు పదే పదే కలకలం రేపాయి. ముఖ్యంగా 2016 లో తెలంగాణలో జరిగిన ఎంసెట్-2 మెడికల్ పేపర్ లీకేజీ ఘటన దేశాన్నే్గ్భ్రాంతికి గురిచేసింది. ఆల్ ఇండియా స్థాయిలో నెట్‌వర్క్ నడిపి, కోట్ల రూపాయలు వసూలు చేసి ప్రింటింగ్ ప్రెస్ స్థాయి నుంచే పేపర్ లీక్ చేశారు. దీంతో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ పరీక్ష రాయాల్సి వచ్చింది. హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలోనే కంప్యూటర్లు హ్యాక్ చేసి, అంతర్గత సిబ్బంది ద్వారా గ్రూప్-1 ప్రిలిమ్స్, అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్షల పేపర్లు లీక్ కావడం అత్యంత భయంకరమైన ఉదంతం. ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లలో మగ్గిపోయిన నిరుద్యోగ యువత రోడ్లెక్కి ఉద్యమించాల్సి వచ్చింది. ఈ లీకేజీల ఫలితంగా పదే పదే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడింది. తరచూ టెన్త్ క్లాస్ బోర్డు పరీక్షల ప్రశ్నాపత్రాలు పరీక్ష ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే వాట్సాప్ గ్రూపుల్లో ప్రత్యక్షం కావడం, ఉపాధ్యాయులు, కార్పొరేట్ విద్యాసంస్థల ప్రతినిధులు అరెస్ట్ కావడం మనం చూస్తూనే ఉన్నాం. మరోవైపు, ఒకే దేశం ? ఒకే పరీక్ష అనే అతిగా కేంద్రీకృతమైన నినాదం కూడా తీవ్రమైన సమస్యలను తెచ్చిపెడుతోంది. భారత్ లాంటి విభిన్నమైన, విశాలమైన దేశంలో కోట్లాది మందికి ఒకే ఏజెన్సీ ద్వారా ప్రవేశ పరీక్షలను నిర్వహించాలనుకోవడం పరిపాలనాపరంగా అత్యంత ప్రమాదకరమైన ప్రయోగం. దేశంలో ఎక్కడో ఒక మూలన ఉన్న పరీక్షా కేంద్రంలో చిన్న లోపం జరిగినా, లేదా ఒక డిజిటల్ నెట్‌వర్క్ హ్యాక్ అయి పేపర్ బయటకు వచ్చినా.. దేశవ్యాప్తంగా ఉన్న 20 నుండి 25 లక్షల మంది విద్యార్థుల శ్రమ బూడిదలో పోసిన పన్నీరవుతుంది. అంతేకాకుండా, రాష్ట్రాల విద్యా బోర్డుల స్వయంప్రతిపత్తి దెబ్బతిని, ప్రాంతీయ వ్యత్యాసాలు ఉన్న విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది.ప్రజాస్వామ్యంలో నిరసన అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు. అది ప్రభుత్వాల కళ్లు తెరిపించడానికి, వ్యవస్థాగత సంస్కరణలు సాధించడానికి ఉపయోగపడాలి. కానీ, ఆ నిరసనలు ప్రజా ఆస్తుల విధ్వంసానికి, హింసకు దారితీస్తే అది అరాచకత్వానికి దారితీసి, అసలు ఆశయానికే విఘాతం కలిగిస్తుంది.ప్రస్తుతం యువత జరుపుతున్న కాక్రోచ్ ఆందోళనలను , నీట్ నిరసనలను ప్రతిపక్షాలు ప్రత్యేకించి కాంగ్రెస్ వంటి పార్టీలు పూర్తిగా తమ రాజకీయ లబ్ధి కోసం హైజాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఇది ఉద్యమ స్వభావాన్ని రాజకీయంగా మార్చేస్తోంది. గతంలో కాంగ్రెస్ సుదీర్ఘ పాలన కాలంలో ఏ రకమైన అవినీతి, వ్యూహాత్మక లోపాలు, ప్రశ్నాపత్రాల కుంభకోణాలు జరిగాయో దేశంలో మధ్య వయస్సులో ఉన్న ప్రతి పౌరుడికీ స్పష్టంగా తెలుసు. నాటి యూపీఏ హయాంలో వెలుగుచూసిన దారుణాలు దేశం ఇంకా మరచిపోలేదు.హింసకు, రాజకీయ హైజాకింగ్‌లకు తావివ్వకుండా, ప్రజాస్వామ్య గీత దాటకుండా సాగే వైజ్ఞానిక, చట్టబద్ధమైన పోరాటాలే ఎంతటి మొండి ప్రభుత్వాల మెడలనైనా వంచుతాయి. సమగ్రమైన, శాశ్వతమైన విద్యా సంస్కరణలకు తిరుగులేని బాటలు వేస్తాయి. రాజకీయనాయకుల స్వార్థానికి, అవినీతి ముఠాల అక్రమార్జనకు లక్షలాది మంది ప్రతిభావంతులైన విద్యార్థుల కన్నీళ్లు, నిరుద్యోగుల నిరాశ బలికాకూడదంటే ప్రతి ప్రశ్నా ప్రజాస్వామ్య ఆయుధంగా మారాలి. ప్రశ్నించే గొంతుకలకు స్పష్టమైన కార్యాచరణ తోడైనప్పుడే పాలకులు దిగివస్తారు. రాజకీయాల రంగు పడకుండా, చట్టసభలు చుట్టుముట్టేలా యువత తెచ్చే ఈ మేథో సంచలనమే రాబోయే రోజుల్లో వ్యవస్థలకు అసలైన దిశానిర్దేశం చేస్తుంది. పారదర్శకతకు పట్టంకడుతూ, పేపర్ లీకేజీలు లేని స్వచ్ఛమైన సమర్థ భారత్‌ను నిర్మించుకోవడమే మన విద్యా వ్యవస్థకు, కష్టపడే ప్రతిభావంతులైన యువతకు మన సమాజం అందించే అత్యున్నతమైన, అసలైన గౌరవం!

# కోర్టు భవనాల ఏర్పాటుపై ఏకపక్ష నిర్ణయాలు తగదు

### అధికారులకు ఫోన్ చేసినా స్పందించరా -ప్రజా పాలనలో జవాబుదారీతనం కరవైంది

### దేశ సమగ్రతను దెబ్బతీయడానికే నీట్ పేరుతో అల్లర్లు - పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి



ఎద్దపల్లి,జూలై 27:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలో రోజురోజుకు పెరిగిపోతున్న పరిపాలనా వైఫల్యాలపై,ప్రజా సమస్యలను గాలికొదిలేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బీజేపీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణానికి దూరంగా రాఘవపూర్ శివార్లలోని గుట్టల కిందకు కోర్టులను మార్చాలని చూడటం సరికాదన్నారు.గత బీఆర్ఎస్ హయాంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల సామాన్య ప్రజలు,వృద్ధులు,సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పేద,మధ్యతరగతి కక్షిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలకు అందుబాటులో ఉండేలా పట్టణ కేంద్రంలోనే కోర్టులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో నిర్మిస్తున్న కోర్టు భవనాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 60 శాతం,రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఇస్తున్నాయని స్పష్టం చేశారు.కేంద్రం ఇస్తున్న నిధులతో నిర్మించే భవనాలను ఎవరో వ్యక్తిగతంగా తెచ్చినట్లు గొప్పలు చెప్పుకోవడం కాంగ్రెస్ నాయకుల సిగ్గుమాలిన తనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.నియోజకవర్గంలో పాలన గాడితప్పిందని,ప్రజా సమస్యలపై జిల్లా కలెక్టర్,సీపీ,డీసీపీ,ఏసీపీ వంటి ఉన్నతాధికారులకు ఫోన్ చేసినా కనీసం స్పందించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనం పూర్తిగా కొరవడిందని,అలాంటి అధికారుల పట్ల ఎమ్మెల్యే ఉదాసీనంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు. గోదావరి బేసిన్ ప్రాంతంలో,శ్రీరామసాగర్ ప్రాజెక్ట్‌లో నీరులేక రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి కష్టాలపై మాట్లాడుతూ.. గోదావరిలో పెరుగుతున్న నీటి మట్టాన్ని సద్వినియోగం చేసుకుని, మేడిగడ్డ వద్ద నుండి నేరుగా పంపుల ద్వారా ఎల్లంపల్లిని నింపి సాగునీటిని అందించాలని కోరారు.

ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురవక బాధపడుతున్న రైతన్నకు బాసటగా నిలవాల్సిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు,నార్లు వేసి నాటు పెట్టిన తర్వాత ప్రత్యామ్నాయ పంటలు వేయాలని మాట్లాడటం దారుణమన్నారు.దేశ సమగ్రతను దెబ్బతీయడానికే నీట్ పేపర్ లీకు పేరుతో కొన్ని అరాచక శక్తులతో కలిసి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కుట్రలు పన్నారని,అయితే ప్రధాని నరేంద్రమోదీ రాజకీయ చాణక్యంతో వారి కుట్రలను భగ్నం చేశారని పేర్కొన్నారు.

రెండున్నరేళ్లుగా కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సాగదీస్తూ బీఆర్ఎస్ నాయకులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.ఎన్నికల హామీల అమలులో విఫలమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా అధికారులు,పాలకులు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని,లేనిచో ప్రజా సమస్యలపై ప్రజలే నేరుగా తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని గుజ్జుల రామకృష్ణారెడ్డి హెచ్చరించారు.

రాబోయే కాలంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే సత్తా ఒక్క బీజేపీకే ఉందని,2029లో రాష్ట్రంలో కచ్చితంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఠాకూర్ రాంసింగ్, శిలివేరు పర్వతాలు,శిలివేరు ఓదెలు,నల్ల మనోహరరెడ్డి,పర్శ సమ్మయ్య,వెల్లంపల్లి శ్రీనివాస్,జంగా చక్రధర్ రెడ్డి,బెజ్జంకి దిలీప్ కుమార్,తుడి రవి,వేల్పుల లక్ష్మినారాయణ, భూషణవేణి శ్రీనివాస్,పెంద్యాల కుమార్,మౌటం నర్సింగం,జెట్టి రాజు,మోర మనోహర్,నక్క శ్రీను,బండ కరుణాకర్, గొట్టిముక్కుల శ్రీనివాస్,సందీప్, సతీష్,కొమిరిశెట్టి రమేష్,కాసనగొట్టు విజయ్,ముస్త్యాల సంతోష్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు రాయితీ విద్యను అందించాలి

### - టీయూడబ్ల్యూజే హెచ్-143 జాతీయ కౌన్సిల్ సభ్యులు అంకరి ప్రకాష్



పెద్దపల్లి,జూలై 27:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ రాయితీ విద్యను అందించాలని టియుడబ్ల్యూజే హెచ్-143 నేషనల్ కౌన్సిల్ సభ్యులు, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ మెంబర్ అంకరి ప్రకాష్,పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ లు విజ్ఞప్తి చేశారు.సోమవారం టీయూడబ్ల్యూజే హెచ్-143 ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో దాదాపు 500 మంది వరకు అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని, మరో 200 వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని వారి పిల్లలందరికీ రాయితీపై విద్యను పొందే అవకాశం కల్పించాలని కోరారు.గతంలో జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలు ఒకరికి పూర్తి ఉచితంగా మరొకరికి 50శాతం రాయితీ విద్యను అందించారని, కానీ ఈ ఏడాది జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే అవకాశాన్ని పరిశీలించాలని వారు కోరారు.జర్నలిస్టుల విజ్ఞప్తిని సావధానంగా ఆలకించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు.జిల్లా కలెక్టర్, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ కోయ శ్రీహర్ష జర్నలిస్టుల అక్రిడేషన్ తో పాటు, జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా ఉండడం పట్ల జర్నలిస్టుల తరపున జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో ఇప్పటికే గత రెండు విడతలుగా 450 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందించారని, ఇంకా మిగిలిన ఉన్న జర్నలిస్టుల పట్ల సైతం కలెక్టర్ సానుబుద్ధితో ఉండటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.జిల్లాలోని వందకు వందశాతం అర్హత గల జర్నలిస్టులందరికి అక్కడేషన్ కార్డు ఇచ్చుకునే అవకాశం రావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తిర్రి తిరుపతి గౌడ్, కత్తెర్ల తిరుపతి యాదవ్,అర్కుట మల్లేష్ యాదవ్,కొయ్యడ తిరుపతి యాదవ్,మేకల సంతోష్,చేగొండ రవి కుమార్ యాదవ్,మాచర్ల వంశీ,తిర్రి సుధాకర్ గౌడ్,సుంకే రాజు,నల్లపు తిరుపతి,మార్పాక అంజి,తూర్పాటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలి

### - ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలులో విఫలమైతే ఏఐసీసీ ముట్టడిస్తాం

### - ఎస్సీ ఎస్టీ నాయకులు బొంకూరి సురేందర్, కండెల వెంకటేష్



పెద్దపల్లి,జూలై 27:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని, లేనియెడల త్వరలో ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మాదిగ శక్తి సంక్షేమ సంఘం మరియు భారత ఎరుకల అభివృద్ధి సంఘం నాయకులు హెచ్చరించారు.ఢిల్లీలోని జంతర్ మంథర్ వద్ద అంబేద్కర్ అభయ హస్తం సాధన కోసం నిర్వహించిన దళిత,గిరిజన ధర్నా కార్యక్రమంలో మాదిగ శక్తి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని, భారత ఎరుకల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కండెల వెంకటేష్‌లు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్లలో నిర్వహించిన బహిరంగ సభలో దళిత,గిరిజన,ఆదివాసీల అభివృద్ధి కోసం చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్' పేరుతో 12 అంశాలతో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,రేవంత్ రెడ్డి,దామోదర రాజనర్సింహ,భట్టి విక్రమార్క,బెల్లయ్య నాయక్,ప్రీతమ్ తదితరుల సమక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి మొదటి మంత్రివర్గ సమావేశంలోనే అమలు పరుస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు.ప్రభుత్వం ఏర్పడి కాలం గడుస్తున్నా ఇప్పటివరకు అంబేద్కర్ అభయ హస్తం అమలు గురించి ఏ ఒక్క ప్రజా ప్రతినిధి కూడా మాట్లాడకపోగా, ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ల ద్వారా గెలిచి మంత్రులుగా,ఎమ్మెల్యేలుగా,ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న దళిత,గిరిజన ప్రతినిధులు సైతం నోరు మెదపడం లేదని మండిపడ్డారు.వారి కళ్లను తెపించడానికే ఢిల్లీలో ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించామని,ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు పరచకుంటే ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ సుజిత్ రావణ్,మద్దెల భవాని, కండెల వెంకటేశ్వర్లు,తగరం రజిత,గంగాధరి లక్ష్మి,వనం పుల్లయ్య, వనం గంగాధర్,వనం కావేరి,వనం లత, బోయిని రంజిత్,ఏటా సంపత్,పల్లె రాకేష్,నేరెళ్ల మహేందర్,కోల ప్రసాద్, చొప్పదండి లక్ష్మణ్,ఆర్నకొండ ఈశ్వర్ దాస్,గంధం కిరణ్,బ్యాంక్ రాజన్న,జగన్నాధం దుర్గాప్రసాద్,ఎర్ర రాందాస్,కొప్పు శ్రీనివాస్,బోరే లక్ష్మణ్,బోరే శ్రీనివాస్,పొన్నం సంతోష్,బుద్దె సాగర్,బొక్కు శ్రీనివాస్,మేరుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ను కలిసిన టీఎన్‌జీవోఎస్ నాయకుడు రమేష్



పెద్దపల్లి,జూలై 27:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) టీఎన్‌జీవోస్ పెద్దపల్లి అర్బన్ జెంట్స్ కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన గాండ్ల రమేష్ పటేల్ సోమవారం రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలపై త్వరగా స్పందించి,వాటిని పరిష్కరించాలని మంత్రిని కోరారు.ఈ విజ్ఞప్తిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు.ఉద్యోగుల సమస్యలను ఎప్పుడైనా తన దృష్టికి తీసుకురావచ్చని,వాటి సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు రమేష్ పటేల్ తెలిపారు.తనను అర్బన్ జెంట్స్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంలో కీలక పాత్ర పోషించిన తోటి ఉద్యోగులకు,టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్,నాయకులు సందీప్ రెడ్డి,అర్బన్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డిలకు మరియు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ గాండ్ల రమేష్ పటేల్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ లు పట్టివేత..



మల్లాపూర్ జూలై 27, ( ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని పాత ధాం రాజ్ పల్లి గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సోమవారం మధ్యాహ్నం మల్లాపూర్ పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. అక్రమ ఇసుక తవ్వకం, రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై ఏ. అనిల్ హెచ్చరించారు.

# ముత్యంపేటలో బాలసభ నిర్వహణ




మల్లాపూర్, జూలై 27 (ప్రజా కలం ప్రతినిధి)మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో సోమవారం బాలసభను గ్రామ సర్పంచ్ తేలు నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొని చిన్నారుల సమస్యలు, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, బాలల హక్కులపై అవగాహన కల్పించారు. సర్పంచ్ తేలు నరేష్ మాట్లాడుతూ, బాలల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ,ఉప సర్పంచ్ వంగ పోతయ్య, పంచాయతీ కార్యదర్శి మురళి మరియు పంచాయతీ పాలకవర్గం పాలకవర్గం, అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లతో పాటు విద్యార్థుల తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డీజీపీ సి.వి. ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి నర్సింగా రావు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 27 (ప్రజా కలం): తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగా రావు సోమవారం రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్‌ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలు సమకాలీన అంశాలతో పాటు కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించిన విషయాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. డీజీపీ సి.వి. ఆనంద్‌కు జువ్వాడి నర్సింగా రావు శుభాకాంక్షలు తెలియజేసి,పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ ఆక్రమణతో రెండు వార్డుల ప్రజలకు సమస్య

### ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన 7, 19 వార్డుల కౌన్సిలర్లు




జగిత్యాల్ ప్రతినిధి జులై 27 (ప్రజా కలం) మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో డ్రైనేజీని ఆక్రమించి నిర్మాణం చేపట్టడంతో వర్షపు నీరు నిలిచిపోయి తీవ్ర మురికినీటి సమస్య ఏర్పడుతోందని స్థానిక ప్రజలు ఆరోపించారు. 7వ వార్డులో ద్యావరశెట్టి దీపిక, అరుణ్‌కుమార్ నిర్మించిన నిర్మాణం కారణంగా డ్రైనేజీ ప్రవాహానికి ఆటంకం ఏర్పడిందని, దీంతో 7, 19వ వార్డుల ప్రజలు మురికినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు 7వ వార్డు కౌన్సిలర్ ధర్మపురి స్వరూప, 19వ వార్డు కౌన్సిలర్ గుడ్ల ఆనంద్ వెల్లడించారు. డ్రైనేజీ ఆక్రమణపై సమగ్ర విచారణ జరిపి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే సమస్యను పరిష్కరించాలని వారు అధికారులను కోరారు.

# ఫర్టిలైజర్ దుకాణాలపై మండల వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీలు





మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 27 (ప్రజా కలం) ఎంఆర్పీ కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక మెట్‌పల్లి పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్లు, విక్రయాల నమోదును పరిశీలించి నిబంధనల అమలును తనిఖీ చేశారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరలకే ఎరువులు విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత డీలర్లపై వ్యవసాయ శాఖ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి హెచ్చరించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ఏవైనా అక్రమాలు లేదా అధిక ధరల వసూళ్లు జరిగితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్ల రీ-వెరిఫికేషన్ చేపట్టాలని
# పిడికి వినతిపత్రం అందజేత



తానూర్,జులై 27(ప్రజా కలం): మండలంలోని ఝరి -బి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల రీ-వెరిఫికేషన్ చేపట్టాలని కమిటీ సభ్యుడు గైక్వాడ్ సాయినాథ్ సోమవారం పిడి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు, గతంలో సర్వేలో సాంకేతిక లోపాల వల్ల పెంకుటిల్లు ఉన్న అర్హులకు ఆన్‌లైన్‌లో స్లాబ్ ఉన్నట్లు నమోదై ప్రొసీడింగ్స్ ఆగాయని తెలిపారు, స్పందించిన పిడి, రెండు రోజుల్లో స్పెషల్ ఆఫీసర్‌తో రీ-సర్వే చేయించి అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# బొంద్రట్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం
## కాలనీవాసుల హర్షం



తానూర్,జులై 27(ప్రజా కలం) : మండలంలోని బొంద్రేట్ గ్రామం హనుమాన్ మందిర్ కాలనీలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ (ను అమర్చి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీంద్ర పటేల్,జెఎల్ఎం సాయినాథ్, ఉప సర్పంచ్ బత్తి శివ, బిజెపి నాయకులు నాగేంద్ర పటేల్, మాజీ వార్డ్ సభ్యులు దత్త హరి, హెల్పర్ బాబు, సాయినాథ్ పాటిల్ పాల్గొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ జర్నలిస్టుల జట్టుకు
# మంత్రి పొంగులేటి అభినందనలు

- ఏపీలో క్రికెట్ టోర్నీ విజేతగా తెలంగాణ స్పోర్ట్స్ జర్నలిస్టుల టీమ్
- కెప్టెన్ గా వ్యవహరించిన ఖమ్మం జర్నలిస్ట్ మానుకొండ రవికిరణ్‌కు ప్రత్యేక ప్రశంసలు.



ఖమ్మం జులై 27(ప్రజా కలం న్యూస్ ) ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ లయోలా కాలేజీ మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన తెలంగాణ స్పోర్ట్స్ జర్నలిస్టుల జట్టుకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి విజయాన్ని అందించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా హెచ్ఎంటీవీ ప్రతినిధి మానుకొండ రవికిరణ్ ను మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా ప్రశంసించారు. మన ఖమ్మం జిల్లాకు చెందిన విలేకరి సారథ్యంలో తెలంగాణ జట్టు అంతర్రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్‌గా నిలవడం గర్వకారణమని కొనియాడారు. క్రీడలు మానసికోల్లాసంతో పాటు జర్నలిస్టుల మధ్య ఐక్యతను, రెండు రాష్ట్రాల ప్రతినిధుల మధ్య స్నేహ సంబంధాలను బలోపేతం చేస్తాయని స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ తెలంగాణ స్పోర్ట్స్ జర్నలిస్టుల జట్టు ఇలాంటి విజయాలను మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.

# నెట్టెంపాడు మోటర్లు వెంటనే ఆన్ చేయాలి
## బాసు హనుమంతు నాయుడు




ప్రజా కలం జులై 27 (గద్వాల ప్రతినిధి) జూరాల ప్రాజెక్టుకు 27. 500 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తున్నప్పటికీ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం మోటర్లను ప్రభుత్వం ప్రారంభించకపోవడంపై గద్వాల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు విమర్శించారు. జూరాల నీటిని గుడ్డం దొడ్డి, ర్యాలంపాడు రిజర్వాయర్లకు ఎత్తిపోసి, కుడి కాల్వకు పూర్తి సామర్థ్యంతో విడుదల చేసి గద్వాల జిల్లా రైతులకు సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# భారతీయ సాంస్కృతికి గోరింటాకు పత్రిక-ప్రిన్సిపాల్ మీనాక్షి

ప్రజా కలం జూలై 27 (గద్వాల ప్రతినిధి)
భారతీయ సంస్కృతికి గోరింటాకు ప్రతికగా నిలిచిందని గద్వాల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మీనాక్షి పేర్కొన్నారు. మహిళ సాధికారిత విభాగం కన్వీనర్ సమత ఆధ్వర్యంలో సోమవారం కళాశాలలో ఆషాఢ మాసం గోరింటాకు వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులతో చేతులకు గోరింటాకు పెట్టుకున్నారు. ఈ ఉత్సవం విద్యార్థినిలు సంస్కృతి సంప్రదాయాలు పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# నీటి వనరులను సంరక్షించుకోవాలి

- తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా చర్యలు - బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి
- పీఎం ఇంటర్న్ షిప్ పథకంపై అవగాహన అవసరం - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ప్రజా కలం జూలై 27 (గద్వాల ప్రతినిధి)
ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున ఉన్న నీటి వనరులను సంరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో సోమవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ సమన్వయ సమావేశం, మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో వాటర్ మరియు శానిటేషన్ మిషన్ సమీక్ష సమావేశం, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం గురించి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆదేశించారు. పోలీస్, శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి బాలల సంరక్షణకు ముందుండాలన్నారు. ఈనెల 29న ఎంపీడీవోలు చైర్మన్ గా తమ మండలాల్లో ఎల్ నినో, జలసిరి, వివిజి రాంజీ, విద్య, తదితర అంశాలపై మండల ప్రజా పరిషత్ సమావేశాలు



నిర్వహించాలన్నారు. ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకంపై నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు ఫలితంగా వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, శిక్షణ సమయంలో స్టైఫండ్, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పథకానికి సంబంధించిన గోడపత్రికలను పలువురు జిల్లా అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సమావేశాల్లో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పీ శంకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్, డిడబ్ల్యూఓ సునంద, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, మిషన్ భగీరథ ఈఈ పరమేశ్వరి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యం

- మహబూబ్‌నగర్‌లో మదర్ అండ్ చైల్డ్ కేర్ యూనిట్ సేవలు మెరుగుదల
- 15 లక్షలతో అధునాతన శస్త్ర చికిత్స పరికరాలు అందజేత
- త్వరలోనే లిసూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభిస్తాం : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జులై 27 :
ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉందన్నారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్‌నగర్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ముడా నిధుల ద్వారా రూ.15 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన అధునాతన శస్త్ర చికిత్స పరికరాలను ఎమ్మెల్యే ఆసుపత్రికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, త్వరలోనే మహబూబ్‌నగర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, తల్లులు, శిశువులకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డెలివరీ కోసం వచ్చే మహిళలకు అవసరమైన ఎక్విప్మెంట్, మందులు, వైద్య సేవలు అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. డాక్టర్లు, నర్సులు, ఆశా వర్కర్లకు విశ్రాంతి సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు కూడా మెరుగైన సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే, రోగులతో పాటు వచ్చే అటెండెంట్లు కూడా శుభ్రతను పాటించాలని సూచించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం, పాన్ వాడకం వంటి చర్యలను నివారించాలని హెచ్చరించారు. డెలివరీ వార్డులో అనవసర రద్దీ లేకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి వారం శుభ్రత, మరమ్మత్తు పనులు చేపడుతూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. శిశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఆసుపత్రి నియమాలను అందరూ పాటించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు గర్భిణీ స్త్రీల ఓపి విభాగాన్ని పరిశీలించి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, కార్పొరేటర్లు సల్మాన్, షబ్బీర్ అహ్మద్, రమేష్ రెడ్డి, ఫక్రు మరియు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, సాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన యూనిఫాంలు
## మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జులై 27:
ప్రతి విద్యార్థికి నాణ్యతతో కూడిన దుస్తులు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలోని కలెక్టర్ బంగ్లా సమీపంలోని వివేకానంద మహిళా కమిటీ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని మహిళా సంఘాల సభ్యుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేయడానికి తయారు చేస్తున్న స్కూల్ యూనిఫాంలను ఎమ్మెల్యే పరిశీలించారు. యూనిఫాంల తయారీలో ఉపయోగిస్తున్న మెటీరియల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యుల చేత 15 రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు మరియు 91 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన మొత్తం 11,800 మంది విద్యార్థులకు రెండు జతల చొప్పున యూనిఫాంలను అందించనున్నట్లు తెలిపారు. ఈ యూనిఫాం తయారీ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, సుమారు నాలుగు నెలల వ్యవధిలో ఒక్కొక్కరికి రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఇక్కడ సుమారు 250 మంది టైలర్లు తమ వీలును బట్టి పనిచేస్తున్నారని, ఒక్క యూనిఫాం కుట్టడానికి రూ.75 చొప్పున పారితోషికం అందుతున్నట్లు వివరించారు. మహిళా సంఘాల సభ్యులకు సంవత్సరం పొడవునా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల డ్రెస్ కొలతలను ముందుగానే మహిళా సంఘాల సభ్యులే స్వయంగా సేకరిస్తున్నారని మహిళా సంఘాల సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు శేఖర్, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం ఢిల్లీలో గళమెత్తిన టీడబ్ల్యూజేఎఫ్
## - జంతర్ మంతర్ లో తెలంగాణ జర్నలిస్టుల ధర్నా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జూలై 27:
దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పై తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో గళమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాత్రికేయులు పార్లమెంటు సమీపంలోని జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో పార్లమెంట్" పిలుపునందుకొని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఢిల్లీ తరలివచ్చిన పాత్రికేయులు ధర్నాలో పాల్గొని సమస్యలపై గొంతెత్తారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరి పక్షాన తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ధర్నా చేయడం అభినందనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పాత్రికేయుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ముందుండి పోరాటం చేయడం గొప్ప విషయమని అన్నారు.
ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టులు కూడా ఈ ధర్నాలో పాల్గొని ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.
ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య




మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పాత్రికేయుడి హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ ధర్నాలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్, సభ్యులు మాన్విక మిశ్రా, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్, కుడుతాడి బాపురావు, కే. రమాదేవి, జగదీశ్వర్, పద్మనాభ రావు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌ల పునరుద్ధరణ, రిటైర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రక్షణ చట్టం, నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పునఃసమీక్ష తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు అందజేశారు.

## జర్మనీలో ఉద్యోగం లక్ష్యంగా నర్సింగ్, ఫిజియోథెరపీ
# అభ్యర్థులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ
## - జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

ఖమ్మం, జూలై 27(ప్రజా కలం న్యూస్ ) ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు జర్మనీలో ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జిల్లా ఉపాధి కార్యాలయం టామ్ కామ్ ఆధ్వర్యంలో నర్సింగ్, ఫిజియోథెరపీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ఉచితంగా జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించ నున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
జర్మనీలో వైద్య రంగంలో అర్హత కలిగిన నర్సింగ్, ఫిజియోథెరపీ నిపుణులకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ శిక్షణా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. జర్మన్ భాషలో నైపుణ్యం సాధించడం ద్వారా విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జర్మన్ భాషా శిక్షణ పూర్తయిన అనంతరం నిర్వహించే అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు జర్మనీలో ఉద్యోగ అవకాశాల కోసం షరతులతో కూడిన ఉద్యోగ ఎంపిక ధ్రువీకరణ పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని నర్సింగ్, ఫిజియోథెరపీ కోర్సులు పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం ఖమ్మం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఎఫ్ -18 లోని జిల్లా ఉపాధి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి తెలిపారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో అవకతవకలు
## : కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదు



ప్రజా కలం జూలై 27 (గద్వాల ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గద్వాల మండలం గోనుపాడు గ్రామానికి చెందిన సుమారు 20 మంది బాధితులు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో తీవ్ర అక్రమాలు చోటుచేసుకున్నాయని, నిజంగా నివాసం లేని నిరుపేదలు, అర్హులైన కుటుంబాలను పక్కనపెట్టి ఇప్పటికే సొంత ఇళ్లు ఉన్నవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. ఏళ్లుగా అద్దె ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో జీవనం సాగిస్తున్న తమలాంటి పేద కుటుంబాలకు న్యాయం జరగలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో జరిగిన ఎంపిక ప్రక్రియపై జిల్లా స్థాయి అధికారులతో సమగ్ర విచారణ జరిపించి, అర్హతల జాబితాను బహిర్గతం చేసి, అనర్హుల కేటాయింపులను రద్దు చేసి నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ వినతిపత్రంపై వెంటనే విచారణకు ఆదేశాలు జారీ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ, శ్రీనివాసులు, బేబీ రాజు, నరసమ్మ, రమేష్, అరుణమ్మ, మల్లికార్జున్, చిట్టిబాబు, నరసింహులు, సులోచన, కృష్ణ, సత్తెమ్మ, రవి, సుందర్రాజు, వెంకట్ రాములు, బలరాముడు, సింగారం, నూర్ అహ్మద్, మహమ్మద్ హుస్సేన్, రాజు, సాకలి శారద, సాకలి జమ్మన్న, సాకలి పవిత్ర, బోయ లక్ష్మన్న, ఈదన్న, బోయ నరేష్, బిస్మిల్లా, అమీద్, కాజమ్మ, దౌలన్న తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి రైతు వేదికలో విత్తన మేళా
## - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య



పాలేరు జులై 27(ప్రజా కలం న్యూస్ )
కుసుమంచి మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ముఖ్య అతిథిగా హాజరై రైతులతో ముఖాముఖి సమావేశమై ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికపై వివరించారు. ఈ సందర్భంగా రైతులకు పెసర, కంది, వివిధ కూరగాయల విత్తనాలను ప్రదర్శించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ వ్యవధిలో అధిక దిగుబడి ఇచ్చే ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వర్షాభావ పరిస్థితులలో ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని డీఏఓ శ్రీ పుల్లయ్య , సూచించారు. రైతులు స్థానిక వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ రాజేష్ గారు, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఫారాల స్వీకరణ వేగవంతం చేయాలి
## - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జులై 27:
జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను వేగవంతం చేసి, గడువులోగా 100 శాతం డిజిటైజేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకున్న ఓటర్లు వాటిని పూర్తిగా నింపి వెంటనే సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బి. ఎల్. ఓ లకు) అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఇంకా ఫారాలు సమర్పించని వారు వెంటనే సమర్పించాలని కోరారు. బి. ఎల్. ఓ లు ఎన్యూమరేషన్ ఫారాలు అందుకొని వివరాలను పరిశీలించి వెంటనే డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువు లోగా ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ పూర్తి చేసి 100 శాతం డిజిటైజేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటరు జాబితాలో నమోదు కావని, దీంతో వారు ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. కాబట్టి ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని సకాలంలో సమర్పించి, ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు నమోదయ్యేలా చూసుకోవాలని సూచించారు.



## స్వల్పకాలంలో అధిక దిగుబడినిచే విత్తనాలను వేసుకోవాలి

### - సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి



ప్రజా కలం న్యూస్ 27 (గద్వాల ప్రతినిధి) జనంసాక తక్కువ నీటితో సాగయే పంటలను ఎంపిక చేసుకోవడం ఉత్తమ మార్గమని సింగిల్ విండో అధ్యక్షుడు శేషంపల్లి తిమ్మారెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని సోమవారం రైతు వేదికలో విత్తనమేళ అవగాహన సదస్సు నిర్వహించారు. రైతు వేదికలో నిర్వహించి విత్తనమేళను తప్పకుండా సందర్శించి విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈసారి నీటి వాడకం చాలా కీలకమని,అందుకే తక్కువ నీటితో వచ్చే మొక్కజొన్న,కంది పెసర,సజ్జ వంటి పంటలు వేసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ స్వల్పకాలిక వర్షాధార పంటలు కూరగాయలు సాగు చేస్తూ లాభసాటి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, పంట మార్పు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో స్వల్పకాలంలో అధిక దిగుబడినిచ్చే విత్తనాలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. ధ్రువీకరించిన విత్తనాలను కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు.విత్తన మేళలో అవగాహన సదస్సులో కాంగ్రెస్ నాయకులు వెంకటన్న, నరేందర్,మధు, పరశురాముడు,ఉప్పరి నారాయణ,ఊరబాయి రాజు,తిమ్మరాజు,వ్యవసాయ శాఖ అధికారులు, విస్తీర్ణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జూలై 27 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.



సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.

ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,

ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిర్మించిన భవనంలో అక్రమ వాణిజ్య సంస్థను అరికట్టాలని సబ్ కలెక్టర్ కి వినతి

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, జులై 27 భద్రాచలం పట్టణంలో హెచ్డిఎఫ్సి బ్యాంక్ రోడ్డులో తీసుకున్న అనుమతులను ఉల్లంఘించి అక్రమంగా నిర్మించిన




భవనంలో ఎటువంటి అనుమతులు లేకుండా జీవి మాల్ అనే వాణిజ్య సంస్థను అరికట్టాలని దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం సబ్ కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సబ్ కలెక్టర్ ఇచ్చిన వినతి పత్రాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోమని చెబుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ... హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ రోడ్లో గ్రామపంచాయతీ నుంచి జి ప్లస్ టు నివాసం కోసం గ్రామపంచాయతీ నుండి అనుమతులు తీసుకొని అనుమతులకు విరుద్ధంగా జి ప్లస్ ఫైవ్ నిర్మాణం జరిపినారు. గ్రామపంచాయతీ ఇచ్చిన ప్రొసీడింగ్ లో ఉన్న ప్రతి అంశాన్ని ఈ భవన నిర్మాణ యజమానులు పూర్తిగా ఉల్లంఘించినారు. ఇరువురు వ్యక్తులు విడివిడిగా అనుమతులు తీసుకొని ఒకే భవనం కింద నిర్మించి ప్రభుత్వాన్ని మోసం ఎట్లా చేస్తారని మేము ప్రశ్నిస్తున్నాం. భవన నిర్మాణమే అక్రమమైనప్పుడు అక్రమమైన భవనములో జివి మాల్ లాంటి సంస్థలు ఎట్లా ఏర్పాటు చేస్తారని అడుగుతున్నాము. అక్రమంగా నిర్మించిన భవనములో జీవిమాల్ సంస్థకు ట్రేడ్ లైసెన్స్ దగ్గర నుంచి అగ్నిమాపక శాఖ కార్మిక శాఖ ఇతరత్రా శాఖలు ఎలా అనుమతులు ఇచ్చారో అర్థంకాని పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భవన యజమానులపై మరియు అక్రమంగా నిర్మించిన భవనంలో చట్టాలు ఉల్లంఘిస్తూ జీవి మాల్ పేరుతో పెట్టే వ్యాపార సంస్థను నిరోధించాలని అధికారులు కోరుతున్నాము.

## రఘుపతిరెడ్డికి నివాళులర్పించిన టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు

తల్లాడ జులై 27 (ప్రజా కలం న్యూస్): కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆయన దశదిన కర్మ తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు చిన్నబ్బాయి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు జివిఆర్, రెడ్డి తేలూరి రఘు,తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా - ప్రజావాణికి 140 పిర్యాదుల స్వీకరణ

మహబూబ్ నగర్
ప్రజా కలం ప్రతినిధి జులై 27:

ప్రజావాణిలో అర్జీదారుల నుండి వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టో మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను సావధానంగా విన్నారు. ప్రతి సమస్యను జాగ్రత్తగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వారికి భరోసా ఇచ్చారు. అధికారులు ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా చదివి అర్థంచేసుకుని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణిలో పంచాయతీరాజ్, మున్సిపల్, నీటిపారుదల, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి శాఖ, ప్రణాళిక శాఖ, విద్యుత్ శాఖ, విద్య, వైద్య ఆరోగ్యం , అటవీ, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 140 వినతులను అధికారులు స్వీకరించారు.

**జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష**

ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొనేందుకు అవకాశం ఉన్నందున నీటి సంరక్షణకు సంబంధించిన పనులను అత్యంత ప్రాధాన్యంతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల పంచాయతీరాజ్ శాఖ మంత్రి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. వాటి ప్రకారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాకు మూడు నెలల్లో సుమారు 1,400 ఫార్మ్ పాండ్లు నిర్మించాలని లక్ష్యం నిర్దేశించారని తెలిపారు. ఇప్పటికే సుమారు 400 ఫార్మ్ పాండ్లను గుర్తించామని, మిగిలిన వాటిని రెండు రోజుల్లో గుర్తించి అంచనాలు సిద్ధం చేసి పరిపాలనా అనుమతులు పొందాలని ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. పనులు వెంటనే ప్రారంభించి ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలని సూచించారు. గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి వ్యక్తిగత సోక్‌పిట్లు, కమ్యూనిటీ సోక్‌పిట్లు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, ఫార్మ్ పాండ్లు వంటి నీటి సంరక్షణ నిర్మాణ పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో సుమారు 83 వేల వ్యక్తిగత సోక్‌పిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా, అక్టోబర్ నాటికి కనీసం 30 వేల సోక్‌పిట్లు పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఇప్పటికే ఉన్న బోర్‌వెల్లు, చేతి పంపులు, ఓవర్‌హెడ్ నీటి ట్యాంకుల వద్ద అవసరమైన చోట రీచార్జ్ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు స్థలాలను గుర్తించి అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు తదితర అన్ని ప్రభుత్వ సంస్థల్లో రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. భవనాల పైకప్పులపై పడే వర్షపు నీటిని పైపుల ద్వారా సోక్‌పిట్లకు మళ్లించడం ద్వారా భూగర్భ జలాలను పెంచవచ్చని తెలిపారు. ప్రతి శాఖాధిపతి తమ పరిధిలోని ప్రభుత్వ భవనాల్లో



రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, వచ్చే ప్రజావాణి సమావేశంలో చేపట్టిన పనుల పురోగతిని ఫొటోలు, జీపీఎస్ ఆధారాలతో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) కింద వ్యక్తిగత మరుగుదొడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు, విలేజ్ ఆర్గనైజేషన్ (వో) భవనాల వద్ద శానిటరీ కాంప్లెక్స్‌లు, డ్రైనేజ్ ఎండ్ పాయింట్ సోక్‌పిట్ల నిర్మాణాలను కూడా వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపిస్తే పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 35 లక్షల మొక్కలు నాటకం లక్ష్యాన్ని నిర్ణయించామని, ఇందులో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని కూడా సమాంతరంగా పూర్తి చేయాలని ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ప్రభుత్వ సంస్థ, ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం నీటి సంరక్షణలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో అవగాహన కల్పించి నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, డి.ఆర్.ఓ ఎ.నర్మల, జడ్. పి. సి. ఈ.ఓ, ఇంచార్జి డి. పి. ఓ వెంకట రెడ్డి, డి. ఆర్. డి.ఓ నరసింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ముప్పును ఎదుర్కోవాలంటే పంటమార్పిడి తప్పనిసరి

### - ఆరుతడి, ఉద్యానవన, ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

### - చిట్యాల రైతు వేదికలో జిల్లా స్థాయి విత్తన మేళా ప్రారంభం

నిర్మల్ జూలై 27 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు పంటమార్పిడి విధానాలను అవలంబించి, తక్కువ నీటితో సాగయ్యే పంటల వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. సోమవారం నిర్మల్ గ్రామీణ మండలం చిట్యాల గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన జిల్లా స్థాయి విత్తన మేళాను కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విత్తన ప్రదర్శన స్టాళ్లను పరిశీలించి రైతులకు పత్తి, కూరగాయలు తదితర పంటల నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని భూగర్భ జలాలను సంరక్షిస్తూ తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు, ఉద్యానవన పంటలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని సూచించారు. సంప్రదాయ సాగు విధానాలకు బదులుగా శాస్త్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా లాభదాయకమని, ప్రభుత్వం కూడా ఈ పంట సాగును ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 8,751 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుండగా, ఈ ఏడాది 1,600 ఎకరాల లక్ష్యానికి ఇప్పటికే 1,670 ఎకరాలకు సంబంధించిన నాన్-సబ్సిడీ మొత్తాన్ని రైతుల నుంచి



సేకరించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది 5,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. రైతులు అవసరానికి మించి రసాయనిక ఎరువులు వినియోగించకుండా, నేల పరీక్షల ఆధారంగా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మాత్రమే ఎరువులు ఉపయోగించాలని కలెక్టర్ సూచించారు. భూసారాన్ని కాపాడేందుకు నానో యూరియా వినియోగాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి రమణ, సర్పంచ్ సుప్రియ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి కాలయాపన ఎందుకు?

### - టియూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్

### - మలహర్ మండల అధ్యక్షులు బూడిద సతీష్



మల్హర్, జూలై 27 ప్రజాకలం ప్రతినిధి : తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను కాలయాపన చేయకుండా త్వరితగతిన గుర్తించి ఆదుకోవాలని టియూఎఫ్ ఫోరం భూపాలపల్లి జిల్లా ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు బూడిద సతీష్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల ముఖ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టియూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్ హాజరై మాట్లాడారు. ఉద్యమకారుల హామీలను త్వరితగతిన నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల గుర్తింపు కొరకు కమిటీ వేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూనే, కమిటీ పేరుతో కాలయాపన చేయడం సరైనది కాదని విమర్శించారు. ప్రభుత్వం వచ్చి మూడేళ్లు సమయం గడుస్తున్నప్పటికీ ఇంకా కమిటీలతోనే కాలం వెళ్లదీయడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కోసం దశాబ్దంన్నర పాటు కష్టపడి, తమ వృత్తులను, వ్యాపారాలను, కుటుంబాలను పక్కన పెట్టి తెలంగాణ ఉద్యమానికి అంకితమై, ఈరోజు ఎంతోమంది ఉద్యమకారులు అనారోగ్యంతో బాధపడుతూ గుర్తింపు లేక దుర్భర జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం ప్రపంచంలోనే ఒక బలమైన ఉద్యమంగా సాగిందని గుర్తుచేశారు.దేశంలోని అనేక రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఉత్తరాఖండ్, జార్ఖండ్‌లలో ఉద్యమకారులను గుర్తించిన విధంగానే ఇక్కడ కూడా ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమకారులను వెంటనే గుర్తించి ఆదుకోవాలని, వారికి గుర్తింపు కార్డులు, ప్రత్యేక సంక్షేమ పథకాలు, పెన్షన్లు మరియు హెల్త్ కార్డులు, బస్, ట్రైన్ పాస్ తో పాటు 250 గజాల ఇంటి స్థలం, ఇళ్లు నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు దాటినా ఉద్యమకారులకు కనీస గుర్తింపు లేకపోవడం దౌర్భాగ్యమన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి ఉద్యమకారులను వెంటనే ఆదుకోవాలని కేకే కమిటీ సూచనలు, అభిప్రాయాల పేరుతో కాలయాపన చేస్తే తెలంగాణలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారులు షేక్ చాంద్ పాష, కోట నవీన్,కిష్టయ్య,చొప్పరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మాజీ సొసైటీ చైర్మన్ రఘుపతి రెడ్డికి నివాళులర్పించిన రైతులు, దగ్గుల శ్రీనివాసరెడ్డి..



తల్లాడ జులై 27 ప్రజా కలం న్యూస్

తల్లాడ మాజీ సొసైటీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ దగ్గుల రఘుపతిరెడ్డి ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆయన దశదిన కర్మ తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతులు ఐలూరి లక్ష్మారెడ్డి, కోటేరు శేషి రెడ్డి, కందికొండ నర్సిరెడ్డి, కోటిరెడ్డి, సంజీవరెడ్డి, దగ్గుల ముత్తారెడ్డి, దగ్గుల నాగిరెడ్డి, దగ్గుల వెంకటరెడ్డి, జమాల్ తదితర రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో స్ట్రాంగ్ మెన్ టైటిల్ ను సొంతం చేసుకున్న మోడెమ్ వంశి

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, జులై 27 హైదరాబాదులో 25, 26 తారీకులలో యాదవ్ జిమ్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరపున మోడెమ్ వంశి స్ట్రాంగ్ మెంట్ టైటిల్ సొంతం చేసుకోవడం జరిగింది. కాంపిటేషన్ నిర్వహించిన నిర్వాహకులు స్ట్రాంగ్ మెన్ టైటిల్ కు లక్ష రూపాయలు బహుమతిని అందజేయడం జరిగింది. అంతేకాకుండా వారి విభాగంలో మొదటి బహుమతిని సాధించినందుకు గాను మరో 25 వేల రూపాయలు నగదు రూపంలో ఇవ్వడం జరిగింది. వచ్చే నెల ఆగస్టులో జరిగే సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో జరిగే ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారున్ని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి మల్లేష్ మరియు తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి , జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ , భవాని శంకర్, ట్రెజరర్ మహంతి వెంకటకృష్ణాజి మరియు పట్టణ ప్రముఖులు పలువురు రాజకీయ నాయకులు పలు క్రీడా సంఘాల నాయకులు అందరూ అభినందించడం జరిగింది.



## పవిత్ర సోమవారం సందర్భంగా బుట్టాయగూడెం శివాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, జూలై 27: పవిత్ర సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఎటపాక మండలం బుట్టాయగూడెం గ్రామంలోని శివాలయంలో భక్తులు ఆలయానికి చేరుకుని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రావణి, బాలకృష్ణ దంపతులు అన్నప్రసాద వితరణ చేపట్టారు. మైలవరానికి చెందిన వాస్తవ్యులు జేసీబీ తిరుపతిరావు అన్నదానానికి సహాయం అందించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తుల సహకారంతో ప్రతి సోమవారం నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బుజ్జి, పులుసు కోటేశ్వరరావుతో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. పర్వదినం సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## టిఆర్ఎస్ పార్టీలో చైతన్యకు దక్కిన సముచిత స్థానం

### - రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా నియామకం

### - నియామక ఉత్తర్వులను అందజేసిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, జులై 27 : భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకురాలు, మాజీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మరియు ధరణి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కనగాల చైతన్యకు సముచిత స్థానం దక్కింది. ఇటీవల కాంగ్రెస్ పార్టీకు రాజీనామా చేసిన ఆమె తెలంగాణ రక్షణ సేన (



టిఆర్ఎస్) పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ తరుణంలో పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. చైతన్యకు సమాజంలో ఉన్న ప్రజాదారణ, సేవా నిరతిని గుర్తించిన కవిత రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా ప్రకటించి, నియామక పత్రాలను అందజేశారు.?ఈ సందర్భంగా కనగాల చైతన్య మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మహిళా విభాగం బలోపేతానికి, పార్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## ముధోల్ నియోజకవర్గానికి చేరుకున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫాం దుస్తులు



నిర్మల్, జులై 27(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఉచిత యూనిఫాం దుస్తులను సరఫరా చేసింది. సోమవారం ఒకే వాహనంలో తానూర్, కుబీర్, ముధోల్, బాసర, భైంసా, లోకేశ్వరం మండలాలకు సంబంధించిన షర్ట్ బట్టలు నియోజకవర్గానికి చేరుకున్నాయి. తానూర్ మండల కేంద్రానికి వచ్చిన ఈ యూనిఫాం క్లాత్‌ను ఎంఆర్సీ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య కార్యాలయంలో సురక్షితంగా భద్రపరిచారు, త్వరలోనే ఈ దుస్తులను మండలంలోని పాఠశాలల వారీగా, మహిళా సమాఖ్య ద్వారా విద్యార్థులకు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడు అజీమ్‌కు ఘన సన్మానం

ప్రజాకలం ప్రతినిధి బూర్గంపహాడ్ , జూలై 27: భద్రాచలం రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అజీమ్‌ను బూర్గంపహాడ్ మండలం సారపాకలో ముస్లిం కార్మిక సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ, సాధారణ కార్మికుడిగా జీవితం ప్రారంభించి రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అజీమ్ ప్రస్థానానికి నిదర్శనమని కొనియాడారు. మారుమూల గ్రామం నుంచి వచ్చిన అజీమ్ చిన్ననాటి నుంచే సేవా దృక్పథంతో ప్రజలకు అండగా నిలుస్తూ, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని భద్రాచలంలో ప్రజాదరణ పొందిన నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. వివిధ సామాజిక, రాజకీయ బాధ్యతలను సమర్థంగా నిర్వహించిన ఆయన నేడు రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం తమకు గర్వకారణమని అన్నారు. ఈ సన్మానం ఆయన సమాజానికి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా నిర్వహించిన చిన్న అభినందన కార్యక్రమమేనని, భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టి ఎందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం కార్మిక సోదరులు అజీమ్‌ను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకుడు షేక్ అబ్దుల్ సలీం, మేవా కమిటీ సభ్యులు మొహమ్మద్ ముస్తఫా, జహీర్ భాషా, మొహమ్మద్ సోహెల్ పాషా, సైదుద్దీన్, ఇమ్రాన్, ఎడియుల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు సాబీర్, కార్మిక నాయకులు, కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపీటీసీ రఘుపతి రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పరామర్శ..



తల్లాడ జులై 27 ప్రజా కలం న్యూస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ దివంగత దగ్గుల రఘుపతి రెడ్డి కుటుంబాన్ని సత్తుపల్లి శాసనసభ్యురాలు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు రఘుపతి రెడ్డి నివాసానికి చేరుకుని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు రఘుపతి రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. తమ ప్రభుత్వం మరియు పార్టీ రఘుపతి రెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధీమా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలి

### వరంగల్,హనుమకొండ జిల్లా కలెక్టర్లకు తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు JAC చైర్మన్ గట్టు నరేష్ గౌడ్ వినతి



వరంగల్ / హనుమకొండ జూలై 27 ప్రజా కలం న్యూస్ : బహుజన విప్లవ వీరుడు,స్వరాజ్య స్థాపకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకలను ఆగస్టు 18న గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని కోరుతూ తెలంగాణ గౌడ యువజన సంఘం (౧ఈూ) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు హనుమకొండ జిల్లా కలెక్టర్‌లకు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్ మాట్లాడుతూ,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ బహుజనుల ఆత్మగౌరవానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన చరిత్రను, త్యాగాలను నేటి తరాలకు తెలియజేసే విధంగా ప్రభుత్వం జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని కోరారు.ఆగస్టు 18న జరిగే జయంతి వేడుకలను గ్రామ, మండల, రెవెన్యూ డివిజన్,జిల్లా స్థాయిల్లో అధికారికంగా నిర్వహించి, ప్రజాప్రతినిధులు,గౌడ సంఘాలు, బహుజన సంఘాల ప్రతినిధులు, ప్రజలను భాగస్వాములను చేయాలని కలెక్టర్లను కోరినట్లు తెలిపారు.సంబంధిత శాఖల అధికారులకు ముందస్తు ఆదేశాలు జారీ చేసి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే జిల్లా స్థాయి ప్రధాన కార్యక్రమాన్ని బహిరంగ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘాల నాయకులు, బహుజన సంఘాల ప్రతినిధులను అధికారికంగా ఆహ్వానించాలని కోరారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ చరిత్ర, ఆయన చేసిన పోరాటాలు, బహుజన సమాజానికి అందించిన స్ఫూర్తిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బండారి జనార్దన్ గౌడ్, చిర్ర సుమన్ గౌడ్,నాగపూరి వెంకటేష్ గౌడ్, నరేష్ గౌడ్ తదితర గౌడ నాయకులు పాల్గొన్నారు.

## న్యూ శాయంపేటలో రోడ్లు,డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే నాయిని, తాజా మాజీ కార్పొరేటర్ శంకుస్థాపనలు..



హనుమకొండ జులై 27 ప్రజా కలం ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ అభివృద్ధిలో వేగంగా దూసుకుపోతోందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం న్యూ శాయంపేట లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రధాన రహదారితో పాటు పలు కాలనీలలో రోడ్లు,డ్రైనేజీ అభివృద్ధి పనులకు 31వ డివిజన్ ఇంచార్జ్ బట్టి శ్రీనివాస్,తెలంగాణ రాష్ట్ర మేర కార్పొరేషన్ చైర్మన్ వెంకట్రాజ్యం,తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు కలిసి హాజరై పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...గత పది సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని న్యూ శాయంపేట గ్రామాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అత్యంత సుందరీకరణ దిశగా, అభివృద్ధి,పట్టణ రూపురేఖల ప్రణాళికతో ముందుకు తీసుకెళుతున్నామని ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.31వ డివిజన్ ఇంచార్జ్ బట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ... డివిజన్ లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని అత్యంత వేగవంతంగా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని అత్యంత వేగంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని పేర్కొన్నారు.తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ...31వ డివిజన్ లో అత్యంత వేగవంతమైన అభివృద్ధి జరుగుతోందని,ఎక్కడ ఏ సమస్య ఉన్నా సత్వరమే పరిష్కరిస్తున్నామని ఇది ప్రజా శ్రేయస్సు,ప్రజా సంక్షేమాన్ని కోరే ప్రభుత్వమని అన్నారు.డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి,ఇంచార్జ్ బట్టి శ్రీనివాస్ కు 31వ డివిజన్ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు,డివిజన్ అధ్యక్షులు అంకేశ్వర సురేందర్,సత్తు రమేష్,కనుకుంట్ల కృష్ణ,భారతాల వెంకన్న,పిండి రమేష్,మంద సునీల్,వెనుకంటి బాలకృష్ణ,గంద్రతి యాదగిరి,ఎనబోతుల సతీష్,వెనుకంటి రాకేష్,బొల్లెన పున్నం చందర్,వేల్పుల ప్రవీణ్, డీసీసీ కార్యవర్గ సభ్యులు మామిండ్ల సురేష్ తో పాటు కాంగ్రెస్ నాయకులు,బొల్లం వాడ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రాణ మిత్రుడి జ్ఞాపకార్థం రక్తదాన మహాయజ్ఞం

### కొమ్మోజు భరత్‌కు వినూత్న నివాళి – స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువత

### “రక్తదానమే ప్రాణదానం” అనే సందేశంతో కళ్యాణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిబిరం

### మిత్రుడి సేవా స్ఫూర్తిని చిరస్థాయిగా నిలబెట్టిన స్నేహితులు



(హన్మకొండ / ఐనవోలు) జులై 27 – ప్రజాకలం ప్రతినిధి: అకాల మరణంతో కుటుంబ సభ్యులను, స్నేహితులను తీవ్ర విషాదంలో ముంచెత్తిన పంతిని గ్రామానికి చెందిన యువకుడు కొమ్మోజు భరత్ జ్ఞాపకార్థం అతని స్నేహితులు చేపట్టిన రక్తదాన శిబిరం ఆదర్శంగా నిలిచింది. హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పంతిని గ్రామంలో కళ్యాణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, భరత్ సోదరుడు శివ మరియు మిత్రబృందం సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామ యువత, పెద్దలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.”రక్తదానం.. ప్రాణదానం” అనే సందేశాన్ని సమాజానికి చాటుతూ నిర్వహించిన ఈ శిబిరంలో పలువురు తొలిసారిగా రక్తదానం చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. మిత్రుడిని కోల్పోయిన బాధను సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమంగా మలచడం ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురి చేసింది.ఈ సందర్భంగా భరత్ స్నేహితులు మాట్లాడుతూ, “భరత్ ఎప్పుడూ సేవాభావంతో ఉండేవాడు. అతని ఆశయాలను కొనసాగించాలనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించాం. అతని జ్ఞాపకం మా హృదయాల్లో ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటుంది” అని తెలిపారు.రక్తదాన శిబిరానికి గ్రామ ప్రజలు విశేషంగా స్పందించి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. రక్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రభుత్వ మిషన్ ఆస్పత్రి వైద్య బృందానికి కళ్యాణ్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, కళ్యాణ్ ఫౌండేషన్ సభ్యులు, భరత్ కుటుంబ సభ్యులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. భరత్ లాంటి యువకుల సేవా స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

## మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

### ఇల్లంద గ్రామానికి చెందిన పిట్టల రమేష్ దశదిన కార్యక్రమంలో పాల్గొని రూ.21,500 ఆర్థిక సాయం అందజేత



జూలై 27 ప్రజాకలం ప్రతినిది:

(వరంగల్ /వర్ధన్నపేట) అకాల మరణం చెందిన ఇల్లంద గ్రామ ముద్దుబిడ్డ, మృదుస్వభావి, అందరి శ్రేయోభిలాషి శ్రీ పిట్టల రమేష్ దశదిన కార్యక్రమంలో ఆయన మిత్రబృందం పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించింది. రమేష్ లేని లోటు తీరనిదని పేర్కొంటూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపింది. ఈ సందర్భంగా మిత్రబృందం తరపున కుటుంబానికి రూ. 21,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రమేష్‌తో తమకు ఉన్న అనుబంధాన్ని ఒక్కొక్కరు గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మురారికార్ భాస్కర్, కొండేటి సత్యం, రంజిత్ రెడ్డి, ఎం.డి. అప్సర్, చిర్ర శ్రీనివాస్ (ల్యాబ్ శ్రీను), బండి కుమార్, కొండేటి సంపత్, వడ్లకొండ ఎల్లగౌడ్, మోతపోతుల శ్రీను, కలకోట ఏలీయా తదితర మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

## అనాథ చిన్నారుల భవిష్యత్తుకు అండగా వాక్ ఫౌండేషన్

### సేవా కార్యక్రమాలు ఆదర్శనీయం

### ఇద్దరు చిన్నారుల విద్యాభ్యాసం కోసం రూపాయలు 24 వేల చెక్కు అందజేసిన వాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ



వరంగల్ జూలై 27, ( ప్రజా కలం ప్రతినిధి)

సమాజ సేవే లక్ష్యంగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరో నిరుపేద కుటుంబాలకు, అనాథ చిన్నారులకు అండగా నిలుస్తున్న వాక్ ఫౌండేషన్ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకుంది.

వరంగల్ 28వ డివిజన్‌కు చెందిన విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఉపుల సతీష్--స్రవంతి దంపతులు నాలుగు సంవత్సరాల క్రితం బలవన్మరణం చెందడంతో అనాథలైన వారి కుమారులు మాస్టర్ విహాన్, మాస్టర్ విరాట్ విద్యాభ్యాసానికి వాక్ ఫౌండేషన్ చేయూతనందిస్తోంది. ఈ చిన్నారులు పదో తరగతి పూర్తి చేసే వరకు చదువుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని వాక్ ఫౌండేషన్ నిర్ణయించింది.

ఈ నేపథ్యంలో బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో సోమవారం 28వ డివిజన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇద్దరు చిన్నారులకు రూ. 12 వేల చొప్పున మొత్తం రూ. 24 వేల విలువైన రెండు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ, వాక్ ఫౌండేషన్ సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే 500కు పైగా నిరుపేద కుటుంబాలకు ప్రతి నెలా 10 కిలోల బియ్యం పంపిణీ, ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు, తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లల చదువుకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా డివిజన్ ప్రముఖులు మాట్లాడుతూ సమాజంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ, సేవా భావంతో ముందుకు సాగుతున్న వాక్ ఫౌండేషన్ సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సముద్రాల పరమేశ్వర్, పొట్టి శ్రీనివాస్, వెనిశెట్టి రోహిత్, ముంద్రాటి వెంకటేశ్వర్లు, కుచన క్రాంతి, అపురూప్ రజనీష్ నేత, బొడ్డు రాకేష్, అశోక్, అయ్యగారు శ్రీను, మండ్లోజు జగన్, మరాఠీ శ్రీకాంత్, బంటి, రమేష్తో పాటు 28వ డివిజన్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తులో యువకుడి వీరంగం.. కత్తులతో దాడులకు యత్నం..!

### - ఓమ్ని పంచర్ సొల్యూషన్ మత్తులో కాలనీలో హల్‌చల్

### - కత్తులు, బ్లేడ్లు, మత్తు పదార్థాలు స్వాధీనం

### - అప్రమత్తమైన కొత్తూరు పోలీసులు



కొత్తూరు, జూలై 27 ( ప్రజా కలం ప్రతినిధి ) కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పేంజర్ల రోడ్డులో ఆరో వార్డులో ఓ యువకుడు ఓమ్ని పంచర్ సొల్యూషన్ మత్తులో వీరంగం సృష్టించి కాలనీవాసులను భయాందోళనకు గురిచేశాడు. మత్తులో అడ్డుగా వచ్చిన వారిపై కత్తులతో దాడి చేసేందుకు యత్నించినట్లు స్థానికులు తెలిపారు. అతని వద్ద కత్తులు, షేవింగ్ బ్లేడ్లు, పంచర్ సొల్యూషన్‌తో పాటు ఇతర మత్తు పదార్థాలు కూడా ఉన్నట్లు సమాచారం. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, కొత్తూరు పోలీసులు వేగంగా స్పందించి యువకుడిని అదుపులోకి తీసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనతో కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, మత్తు పదార్థాలకు బానిసవుతున్న యువతపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఇలాంటి మత్తు పదార్థాల విక్రయాన్ని పూర్తిగా అరికట్టాలని పోలీసు శాఖను కోరుతున్నారు.

## దగ్గుల రఘుపతి రెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న పిడమర్తి రవి..



తల్లాడ జులై 27 ప్రజా కలం న్యూస్ స్వర్గీయ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి దగ్గుల రఘుపతి రెడ్డి దశదిన కర్మ (దిశదిన కార్యక్రమం) సందర్భంగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పిడమర్తి రవి ఆయన నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా రఘుపతి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు.అనంతరం రఘుపతి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. రఘుపతి రెడ్డి మృతి పట్ల తీవ్ర సెంతాపాన్ని ప్రకటిస్తూ, ఆ కుటుంబానికి తన సానుభూతిని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్టసమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ముఖ్య నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌కు చెక్.. ఇద్దరు వాహనదారులకు జైలు శిక్షలు

### – ఒకరికి 2 రోజులు.. మరొకరికి 3 రోజుల జైలు శిక్ష విధించిన కోర్టు



ప్రజా కలం జులై 27 (గద్వాల ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పదేపదే పట్టుబడుతున్న వాహనదారులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గద్వాల పట్టణ పరిధిలో ట్రాఫిక్ పోలీసు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పలుమార్లు పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు గౌరవ ఫస్ట్ అడిషనల్ జె.ఎఫ్.సి.ఎమ్. కోర్టు మెజిస్ట్రేట్ శ్రీ డి. వెంకటేష్ గారు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.శెట్టి ఆత్మకూరు గ్రామానికి చెందిన నాగరాజు, వయస్సు 22 సంవత్సరాలు, గతంలో రెండుసార్లు మద్యం సేవించి వాహనం నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడటంతో, సోమవారం ఫస్ట్ అడిషనల్ జె.ఎఫ్.సి.ఎమ్. కోర్టు మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష ఇస్తూ వెల్లడించారు. అదేవిధంగా నది అగ్రహారం గ్రామానికి చెందిన రాముడు, వయస్సు 45 సంవత్సరాలు, వరుసగా మూడుసార్లు మద్యం సేవించి వాహనం నడుపుతూ గద్వాల ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడటంతో, సోమవారం గౌరవ కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది.మద్యం సేవించి వాహనం నడపడం వల్ల వాహనదారుడితో పాటు ఇతర అమాయకుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారిపై ఇకపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, మద్యం సేవించి వాహనం నడపకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.

## మాట నిలబెట్టుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం

### - తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం

(వరంగల్/ పర్వతగిరి) జూలై 27, ప్రజాకలం ప్రతినిధి.

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో బస్ స్టాండ్ ఆవరణలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు గరుగు రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ ముదురకోల నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు మండల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కేకే కమిటీ ఆగస్టు 15 తారీకు లోపు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాలయాపన లేకుండా వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో స్వరాష్ట్రం కోసం ఎలా అయితే ఉద్యమాలు చేశామో వంట వార్పు రాస్తారోకోలు బందులు లాంటి కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వడ్లకోండ రమేష్, అకారపు రాములు, బూర శ్యాం గౌడ్, బొట్ల మధు, బైరి అశోక్, అర్షం కూమార్ బుద్దె నాగరాజు, కత్తుల శ్రీనివాస్, యండి.ఆఫిజ్, గఫార్, నాగుల రాజు, బరిగల వియజ, సంతోష్ రాంబాబులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# లాల్‌బజార్ పాఠశాలలో అరైవ్ అలైవ్ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం



కంటోన్మెంట్, జులై 27: ప్రజాకలం ప్రతినిధి : లాల్‌బజార్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నేడు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ అవగాహన సదస్సును నిర్వహించారు. మల్కాజిగిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ బి. సుమతి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్-1) కె. రాహుల్ రెడ్డి, ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా త్రిములగిరి ట్రాఫిక్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. చిన్నతనం నుంచే ట్రాఫిక్ నిబంధనలు పాటించే అలవాటును పెంపొందించు కోవాలని ఆయన సూచిం చారు. విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్‌ను, నడవడానికి ఫుట్‌పాత్‌లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. మైనర్లు చట్టబద్ధమైన వయస్సు రాకముందు వాహనాలు నడపకూడదని హెచ్చరిం చారు. అంతేకాకుండా, తమ కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు ద్విచక్ర వాహనా లు నడిపేటప్పుడు హెల్మెట్, కారులో సీటుబెల్ట్ ధరించేలా విద్యార్థులే ప్రోత్స హించాలని కోరారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకం,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. విద్యార్థులు ట్రాఫిక్ సేఫ్టీ అంబాసిడర్లుగా మారి సమాజంలో రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఎ. ఎల్. విజయలక్ష్మి, త్రిములగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అదనపు ఇన్‌స్పెక్టర్ పి. రామనయ్య, ఉపాధ్యాయులు శ్రీనాథ్ శర్మ, భాగ్యవతి, విక్టోరియా, ఆర్. రామకృష్ణ, పి. ఈ. టీ. శ్రీనివాసరావు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న ఈ అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు అభినందించారు.

## మున్సిపల్ కార్మికులకు సెలవులని అమలు చేయాలి

### తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి

రాజేంద్రనగర్, జూలై 27,(ప్రజా కలం)

తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ,రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం మద్దిలేటి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతోకి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ మారుశుద్ధ్య కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేసి సాధించుకున్న సెలవులను అమలు పరచాలన్నారు. స్పెషల్ కమిషనర్, -2026 రోజు సర్క్యులర్ నెంబర్:/2026--256 గ్రేటర్ పరిధిలోని అన్ని కార్పొరేషన్ లోని జోనల్ కమీషనర్, డిప్యూటీ కమిషనర్లకు,15వ క్యాజువల్ ,8 పండగ సెలవులని, మహిళలకు 120 ప్రసూతి కానుపులను అమలు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని జోనల్ కమిషనర్ గారికి వివరించడం జరిగింది. కమిషనర్ స్పందిస్తూ కార్మికులకు ఇచ్చేటువంటి సెలవులని తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ఎల్బీనగర్ జోన్ అధ్యక్షులు బి రాములు, సుఖమ్మ, జ్యోతి, కొమురమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రక్షణ సమితిలో నియామకాలు

## 9 పార్లమెంట్లు, 19 నియోజకవర్గాలకు ఇంచార్జీలు
## బీసీలకు పెద్దపీట,మహిళా విభాగం అధ్యక్షురాలిగా మనోజ
## విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా జానపాటి రాము యాదవ్
## బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా అల్లంపల్లి రామకోటి

హైదరాబాద్, జూలై 27 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రక్షణ సేన రాజకీయాల్లో దూసుకుపోయేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా పార్టీ కోసం పని చేస్తున్న వారికి పదవీబాధ్యతలను అప్పగిస్తున్నట్లు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత వెల్లడించారు. అందులో భాగంగా 19 అసెంబ్లీ, 9 లోక్‌సభ నియోజకవర్గాలకు ఇంఛార్జీల నియామకం చేసి వివరలను ప్రకటించారు. ఇప్పటికే మొదటి విడతలో 23 అసెంబ్లీ స్థానాలకు ఇంఛార్జీలను ప్రకటించిన కవిత, తాజాగా రెండో విడత జాబితాలోనూ బీసీ వర్గాలకే పెద్దపీట వేసినట్లు స్పష్టం చేశారు. పార్లమెంట్, నియోజకవర్గాలతో పాటు పార్టీకి చెందిన పలు అనుబంధ విభాగాలు, జిల్లా కమిటీల బాధ్యలను పలువురికి అప్పగిస్తున్నట్లు అమె స్పష్టం చేశారు. మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా పడాల మనోజ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా జానపాటి రాము యాదవ్, బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా అల్లంపల్లి రామకోటి ని ఎంపిక చేశారు. గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నడిపెల్లి వెంకటేశ్వర రావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా కుందూరు దేవేందర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలిగా సుమలత సుధాకర్ శర్మ నియామిస్తున్నట్లు కవిత ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని కమిటీల్లోనూ బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం ప్రత్యేకం. కాగా కవిత పార్టీ ప్రారంభం నుండి బీసీలకు రాజకీయంగా ఎదగాలని వారికి జనాభా ప్రాతిపాధికన రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా తమ పార్టీ నుండి ఆ ప్రక్రియను మొదలు పెట్టాలని తెలుస్తుంది..



## తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా మనోజ గౌడ్ నియామకం

హైదరాబాద్:జులై 27:ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా మనోజ గౌడ్ నియమితులయ్యారు.

తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత కు మనోజ గౌడ్ ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టు కుంటూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, మహిళల సాధికారతకు, తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధనకు నిరంతరం నిబద్ధతతో కృషి చేస్తానని ఆమె వెల్లడిం చారు. ఎల్లప్పుడూ కవితక్క వెంటే నిలిచి, పార్టీ బలోపేతానికి ప్రజా పోరాటాలలో ముందు వరుసలో నిలబడిన మనోజ గౌడ్ అంకితభావానికి, ధైర్యానికి ఈ పదవి సరైన గుర్తింపు అని పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశాయి.

తన నాయ కత్వంలో తెలంగాణ రక్షణ సేన మహిళా విభాగం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ, పార్టీ నాయకులు కార్య కర్తలు మనోజ గౌడ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



# గ్రామంలో విద్యుత్ సమస్య తలెత్తకుండా చేస్తా

## మహేశ్వరం లో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్



మహేశ్వరం, జూలై 27,(ప్రజా కలం )

మహేశ్వరం గ్రామంలో విద్యుత్ సమస్య తలెత్తకుండా చేస్తానని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అన్నారు. సోమవారం రోజున గ్రామ పంచాయతీ మహేశ్వరం పరిధిలోని పాత గ్రామ పంచాయతీ నందు మహేశ్వరం గ్రామ ప్రజలు చాలాకాలంగా ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యలు మరియు విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలను నివారించేందుకు చర్యలు గైకొని, ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ, గ్రామంలో పెరుగుతున్న జనాభా, నూతన కాలనీలు మరియు విద్యుత్ వినియోగం అధికమవుతున్న నేపథ్యంలో లో వోల్టేజ్ సమస్యలు తీవ్రంగా ఉండడంతో ఇండ్లలోని టీవిలు, ఫ్రిజ్ లు, ఇతర ఎలక్ట్రిక్ పరికరాలు కాలిపోయినవని ఇట్టి లో వోల్టేజ్ సమస్యల వలన గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖ అధికారులతో నిరంతరం సమన్వయం చేసి ఈ నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించినట్లు వెల్లడించారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభంతో గ్రామంలోని సంబంధిత ప్రాంతాల్లో విద్యుత్ వోల్టేజ్ మెరుగుపడి, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందడంతో పాటు గృహ వినియోగదారులు, రైతులు, చిన్న వ్యాపారులు మరియు ఇతర విద్యుత్ వినియోగదారులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని సర్పంచ్ తెలుపుతూ, గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ జొరల రమేశ్ , వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టామ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, మాజీ డైరెక్టర్ కడమోని ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, దుడ్డు కృష్ణ యాదవ్, సున్నం కృష్ణ, ఆవులకాడి శ్రీశైలం, నిమ్మగూడెం దయానంద్ గౌడ్, మిద్దింటి యాదగిరి, పొటర్ల తిరుపతయ్య, కటికల పరమేష్, మోతే కృష్ణ, ప్రొద్దుటూరి శ్రీధర్, కావలి చంద్రయ్య, వోదిని అంజప్ప, పంచాయతి కార్యదర్శి సుజాత, మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు త్రాగునీటి సరఫరా కొరకు నూతన పైప్ లైన్ పనులు ప్రారంభించిన మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్

మహేశ్వరం, జూలై 27,(ప్రజా కలం)

మహేశ్వరం పరిధిలోని వివిద కాలనీలలో త్రాగునీటి వాసుతులు కల్పించుటకు గాను 15 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులతో గ్రామ ప్రజలకు త్రాగునీటి సరఫరా కొరకు నూతన పైప్ లైన్ వేయుటకు పనులను మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు త్రాగునీటి కొరత ఏర్పడకుండా, గ్రామ ప్రజలు ఎవరు కూడా త్రాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొకుండా ఉండడానికి గ్రామంలో నూతన త్రాగునీటి సరఫరా పైప్ లైన్ వేయడం జరుగుతుందని ప్రజలకు నిరంతర త్రాగు నీటి సరఫరా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ జొరల రమేశ్,, వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టామ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, మాజీ డైరెక్టర్ కడమోని ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, దుడ్డు కృష్ణ యాదవ్, సున్నం కృష్ణ, ఆవులకాడి శ్రీశైలం, నిమ్మగూడెం దయానంద్ గౌడ్, వత్తుల సన్నీ కుమార్, పోల్కం రమేష్, మోతే కృష్ణ, విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతి కార్యదర్శి సుజాత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.








## మహేశ్వరం మండలం విఓఏ ల రివ్యూ మీటింగ్ నిర్వహించిన మహేశ్వరం ఎంపీడీఓ శారదమ్మ

మహేశ్వరం, జూలై 27,(ప్రజా కలం)

మహేశ్వరం మండలం విఓఏ ల రివ్యూ మీటింగ్ ఎంపీడీఓ శారదమ్మ నిర్వహించారు. హాజరైన చిన్న సంఘాలు,గ్రామ సంఘాలు,మండల సమాఖ్య పనితీరు అడిగి తెలుసుకోవడం జరిగింది.అన్ని సెర్ప్ కార్యక్రమాల పైన వి ఓ ఏ లను రివ్యూ చేయడం జరిగినది.బ్యాంకు లీకేజీ,స్త్రీనిధి, ఎంటర్ప్రైజెస్, పీఎంఫమ్ లోన్స్ గురించి రివ్యూ చేయడం జరిగింది ముఖ్యంగా తెలంగాణ జలసిరి, ఎల్ నినో ప్రభావం , వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే విధానం పైన ఓరియంటేషన్ ఇవ్వడం జరిగింది. రేపటి నుంచి నాలుగు రోజులపాటు మండలంలో ఉన్న 30 గ్రామపంచాయతీలలో జలసిరి ప్రోగ్రాం మీద గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పంటకు పంట కుంటలు, ప్రతి ఊరికి ఊట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు, వీటి గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఏపీఎం సంతోష్ కుమార్, డిపిఎం యాదయ్య, వి బి జి రామ్ జి (ఈసీ) ఆదిత్య రాజ్ అందరూ సీసీలు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ రైతు వేదికలో నేడు 'రైతు నేస్తం' కార్యక్రమం.

**ఎల్ నినోపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన.**

దుబ్బాక ప్రజాకలం జూలై 27:

రాయపోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఉదయం 9:30 గంటలకు 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలు, తక్కువ నీటితో సాగు చేయగల పంటల ఎంపిక, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన సాగు విధానాలు తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించనున్నారు. కావున రాయపోల్ మండలంలోని రైతు సోదరులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## తెలంగాణ మరియు హైదరాబాద్ ఎలైట్ 2026 బ్రాండ్ అవార్డ్స్

కూకట్ పల్లి, జులై 27, ప్రజా కలం ప్రతినిధి:

గ్లోబల్ పిన్నాకిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ మరియు హైదరాబాద్ ఎలైట్ బ్రాండ్ అవార్డ్స్ -- 2026 కార్యక్రమం హైదరాబాద్ టీ వర్క్స్ లో అత్యంత వైభవంగా నిర్వహించారు. సాంకేతిక మహిళా సాధికారికత







వ్యాపారం, పరిశ్రమ, స్టార్టప్‌లు, విద్య, వైద్యం, సాంకేతికత, మహిళా సాధికారత, సామాజిక సేవ తదితర రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన వ్యక్తులు, సంస్థలను ఈ వేదికపై ఘనంగా సత్కరించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డు కార్యదర్శి కలిచరణ్ ఎస్ ఖర్తాడే ఐఏఎస్, ఒలింపిక్ పతక విజేత, పద్మభూషణ్ అవార్డు గ్రహీత సైనా నెహ్వాల్, భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఆదిత్య ప్రవీణ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే యు పి ఎస్ సి సివిల్ సర్వీసెస్ ర్యాంకర్ మరియు తెలంగాణ ప్రభుత్వ గ్రూప్--× అధికారి డా కట్టా ప్రత్యూష, యు పి ఎస్ సి సివిల్ సర్వీసెస్ ర్యాంకర్ అనిశెట్టి ఆశిష్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. వ్యవస్థాపకురాలు అండ్ డైరెక్టర్ రిషిత రుమల్లా .మరియు సహ వ్యవస్థాపకుడు నచికేత్ రుమల్లా నాయకత్వంలో పనిచేస్తున్న గ్లోబల్ పిన్నాకిల్ ఫౌండేషన్, 'ఆ స్పైర్ టూ ఇన్స్పైర్' అనే లక్ష్యంతో ప్రతిభను గుర్తించి గౌరవించడం, నాయకత్వాన్ని ప్రోత్సహించడం మరియు సమాజాభివృద్ధికి తోడ్పడే వ్యక్తులు, సంస్థలను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఈ అవార్డుల ద్వారా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వ్యక్తులు, సంస్థలను గౌరవిస్తూ, రాష్ట్రంలో ఆవిష్కరణ, నాయకత్వం మరియు ఉత్తమతను మరింత ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.



## భూసర్వేలను పారదర్శకంగా నిర్వహించి ప్రజల విశ్వాసం పెంపొందించాలి: కలెక్టర్ కె.హైమావతి.

సిద్దిపేట ప్రజాకలం జూలై 27.

భూసర్వేలను చట్టం నిర్దేశించిన నిబంధనలకు లోబడి పారదర్శకంగా నిర్వహిస్తూ, రెవెన్యూ, సర్వే శాఖలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో భూభారతి--భూసర్వే రీ-సర్వేపై రెవెన్యూ, సర్వే శాఖ అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు, అనంతరం పట్టా భూములు, చివరగా గ్రామకంఠం ప్రకారం భూములను సర్వే చేయాలని సూచించారు. ఒక రెవెన్యూ గ్రామానికి మాత్రమే నిర్దిష్ట హద్దులు ఉంటాయని, రెవెన్యూ రికార్డుల ఆధారంగానే భూములను నిర్ధారించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన సర్వే నిర్వహించి, చట్టబద్ధంగా భూములను అనుభవిస్తున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూసర్వే విధానంలో కాలానుగుణంగా మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొంటూ, రెవెన్యూ కార్యాలయాల్లో శాశ్వత రికార్డులను పటిష్టంగా నిర్వహించి రికార్డు గదుల్లో భద్రపరచాలని సూచించారు. ప్రభుత్వ భూముల సరిహద్దుల్లో చట్టప్రకారం శాశ్వత సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసి, పకడ్బందీ మ్యాపులను సిద్ధం చేయాలని అన్నారు. ఆయా రికార్డులను సర్వే, రెవెన్యూ, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రికార్డు గదులను పటిష్టంగా ఏర్పాటు చేయడంతో పాటు ప్రతిరోజూ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల్లో రెవెన్యూ, సర్వే శాఖలపై నమ్మకాన్ని పెంపొందించే విధంగా విధులు నిర్వహించాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం లేదా అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తహసీల్దార్ల వద్దకు వచ్చే దరఖాస్తుల్లో అన్ని వివరాలు సక్రమంగా ఉన్నవాటినే ధ్రువీకరించాలని, చట్టం నిర్దేశించిన మేరకే అన్ని పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, డీఆర్వో నాగరాజమ్మ, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ ఆర్డీఓలు సదానందం, రామూర్తి, చంద్రకళ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య, తహసీల్దార్లు, సర్వే అధికారులు పాల్గొన్నారు.



## గజ్వేల్ రైతు వేదికలో ఎల్ నినో ప్రభావంపై అవగాహన సదస్సు, విత్తన మేళా

**- రైతులు వాతావరణం కి అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి**
**- రైతులకు ప్రభుత్వం ఉచితంగా డ్రిప్ - స్ప్రింక్లర్లు అందించాలి**
**-మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగరావు**

గజ్వేల్: 27 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో గల రైతు వేదికలో సోమవారం వాతావరణ మార్పులు మరియు ఎల్ నినో ప్రభావంపై మండల వ్యవసాయ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు, విత్తన మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగరావు హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎల్ నినో ప్రభావం వల్ల సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని, కాబట్టి రైతులు సాంప్రదాయ పంట విధానాన్ని మార్చుకుని, వాతావరణ మార్పులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలన్నారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రభుత్వం అందించే సూచనలను పాటించాలని, నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి పంట సాగును ఈ సీజన్‌లో తగ్గించుకోవడం శ్రేయస్కరం అన్నారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకుని, తక్కువ నీటితో సమర్థవంతంగా పండే జొన్న, సజ్జ, కంది, పెసర, మినుము, నువ్వులు, వేరుశనగ, కూరగాయల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులకు అందుబాటులో విత్తనాలు ఉండేవిధంగా ప్రభుత్వం తేది 27 జూలై నుండి 29 జూలై వరకు రైతు వేదికలో లభిస్తాయి. కాబట్టి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్షపు నీటిని వ్యర్థంగా పోనీయకుండా నిల్వ చేసుకోవాలని, సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అత్యవసర సమయంలో పంటలకు నీటి ఎద్దడి రాకుండా చూసుకోవచ్చని, సరైన నీటి యాజమాన్య పద్ధతులను పాటిస్తే ఎల్ నినో ప్రభావాన్ని సులభంగా అధిగమించవచ్చని తెలిపారు. ముఖ్యంగా రైతులకు ఉచితంగా డ్రిప్ - స్ప్రింక్లర్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి, నక్క సంతోషి రాములు, వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ వార్డుల రైతులు పాల్గొని సదస్సును దిగ్విజయం చేశారు.

## వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయాలి

**బోర్లలో నీటి లభ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా బోరు రీఛార్జ్**
**మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**

మహేశ్వరం, జూలై 27,(ప్రజా కలం)

మహేశ్వరం నందు భూగర్భ జలాల సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, గ్రామంలోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న బోరు వద్ద బోరు రీఛార్జ్ పనుల కోసం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ స్థలాన్ని పరిశీలించి మార్కింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ, గ్రామంలో భూగర్భ జలాల మట్టాన్ని పెంచడం, వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయడం, బోర్లలో నీటి లభ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా బోరు రీఛార్జ్ పనులను చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి నీటి వనరును సంరక్షించడం ఎంతో అవసరమని, బోరు రీఛార్జ్ వ్యవస్థ ద్వారా వర్షపు నీరు నేరుగా భూగర్భ జలాల్లోకి చేరి భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ జొరల రమేశ్, వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, మాజీ డైరెక్టర్ కడమోని ప్రభాకర్, దుడ్డు కృష్ణ యాదవ్, ఆవులకాడి శ్రీశైలం, మోతే కృష్ణ, పంచాయతి కార్యదర్శి సుజాత, మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులపై ప్రత్యేక ప్రగతి సమీక్ష సమావేశం నిర్వహించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, జూలై 27,(ప్రజా కలం)

శంషాబాద్ మండల కేంద్రంలోని మండల కార్యాలయంలో ఈరోజు అభివృద్ధి పనులపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక ప్రగతి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, మరియు మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు విస్తృతంగా పాల్గొన్నారు.

## మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం చేసిన మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మా బాయ్ నరసింగరావు

గజ్వేల్:28 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ 10వ



వార్డుకు చెందిన మహేందర్ నాయక్ సోమవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగరావు మంగళవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వారు, మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించి ధైర్యం చెప్పారు.కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రవాడ బాలకృష్ణ,డీజే షాదుల్,గూగ్లోతె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రజాప్రతినిధులు

గజ్వేల్ నియోజకవర్గం:27 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం సమాజ బాధ్యత అని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గం మార్కుక్ మండలంలో ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతిచెందిన రాజంగారి సత్తెమ్మ కుటుంబానికి స్థానిక ప్రజాప్రతినిధులు తాజా,మాజీ ఎంపీపి పాండు గౌడ్, సర్పంచ్ భవాని బాలకిషన్, మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, గ్రామ పెద్దలు,దాతలు కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధను పంచుకున్నారు. కుటుంబం ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు.మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట కర్రోల్ల నర్సింలు, దుబ్బాసి బాలయ్య ,శ్రీగిరిపల్లి కృష్ణ,మాజీ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరోళ్ళ కర్ణాకర్,రాజంగారి దేవయ్యా ,యముడాల లక్ష్మణ్, బిక్షపతి,నర్సింలు, గిద్దెల బిక్షపతి,కొండనోళ్ళ నరేష్,కొండనోళ్ళ ప్రశాంత్ ఉన్నారు.





## మిషన్ భగీరథ ట్యాంకులను శుభ్రంగా ఉంచాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

ప్రజా కలం ప్రతినిధి లావణ్య జూలై 27 మెదక్ మిషన్ భగీరథ ట్యాంక్ లను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం రేగోడు మండలంలోని మిషన్ భగీరథ నీట ట్యాంక్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. వర్షకాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తాగు నీటి ట్యాంక్ లను పరిశుభ్రంగా ఉంచి, పైపు లైన్ ను లీకేజీ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారి నాగభూషణం, అధికారులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షురాలుగా జీడి రజిని సంపత్ గౌడ్

మల్కాజిగిరి జూలై 27 (ప్రజా కలం ప్రతినిధి)లి

లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షరాలుగా జీడి




రజిని సంపత్ గౌడ్,ప్రధానకార్యదర్శిగ జీడి రాకేష్ గౌడ్,కోశాధికారిగా నటరాజ్ రంగోజు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎండి 320 ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ లయన్ హరీష్ రెడ్డి,యండి 320 కోశాధికారి లయన్ ఉన్న రెడ్డి,జిల్లా వైస్ గవర్నర్ లు సురేష్ మండ,శేఖర్ రెడ్డి,పాల్గొనారు.ఈ సందర్భంగా పేద విద్యార్థుల చదువుల కోసం 12 వేల రూపాయలను జీడి రజిని సంపత్ గౌడ్ అందజేశారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ నగేష్

ప్రజా కలం ప్రతినిధి లావణ్య జూలై 27 మెదక్ జిల్లా రేగోడు కస్తూర్బా గాంధీ పాఠశాలను సోమవారం తనిఖీ చేసి విద్యార్థినిలతో మాట్లాడారు



విద్యార్థినిలు మంచిగా చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని అదనపు కలెక్టర్ విద్యార్థినిలతో చెప్పారు పాఠశాల ప్రాంగణంలోని వంటశాల నిత్యవసర సరుకులను పరిశీలించారు అదనపు కలెక్టర్ వెంట తాసిల్దార్ దత్తారెడ్డి తదితరులు ఉన్నారు

## బీసీ నాయకత్వానికి పెద్దపీట

### గజ్వేల్ అభ్యర్థిగా కొట్టాల యాదగిరి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర నాయకుడు

గజ్వేల్:27 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకుడు కొట్టాల యాదగిరిని గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా, రానున్న ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు.ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గజ్వేల్ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గజ్వేల్ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా బీసీ వర్గాలకు ప్రధాన రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కల్పించలేదని ఆయన పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రక్షణ సేన బీసీ వర్గానికి అవకాశం కల్పించడం శుభపరిణామమని అన్నారు.బీసీ అభ్యర్థిని ప్రకటించడాన్ని నియోజకవర్గ ప్రజలు స్వాగతిస్తున్నారని,అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తోందని తెలిపారు.బీసీ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించే వరకు నిరంతరం ప్రజల్లో ఉండి పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యం కల్పిస్తూ తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.



# తెలంగాణలో ఖరీదైన వైద్యంతో ఆరోగ్య భద్రత!

దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వైద్య ఆరోగ్య సేవలు సర్వత్ర అభినందన అందుకుంటున్నాయి. స్థానికంగా కొన్ని విమర్శలు లేకపోలేదు. తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య రంగంలో కొన్ని మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ, సాధారణ ప్రజలపై పడుతున్న వైద్య భారం మాత్రం వేగంగా పెరుగుతోంది. తాజా గణాంకాలు చూస్తే ఆసుపత్రిలో చేరి చికిత్స పొందాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు తెలంగాణ ప్రజలు దేశంలోనే ఎక్కువ ఖర్చు చేస్తున్న రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తోంది. ఇది కేవలం ఆరోగ్య రంగ సమస్య మాత్రమే కాదు; కుటుంబాల ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీసే సామాజిక సమస్య కూడా.జాతీయ సర్వే వివరాల ప్రకారం, ప్రసవాలను మినహాయించి తెలంగాణలో ఒక్కో ఆసుపత్రి చేరికకు సగటు వైద్య వ్యయం సుమారు ?52,743. దేశ సగటు మాత్రం ?37,858 మాత్రమే. అంటే తెలంగాణలో చికిత్స ఖర్చు జాతీయ సగటుతో పోలిస్తే దాదాపు 40 శాతం ఎక్కువ. మరో లెక్క ప్రకారం ఆర్థిక భారం ?55,863 వరకు ఉందని పేర్కొన్నారు. ఈ వ్యత్యాసం రాష్ట్రంలో వైద్య సేవలు ఎంత ఖరీదైనవో చూపిస్తోంది. ఈ అధిక ఖర్చుకు ప్రధాన కారణం ప్రైవేట్ ఆసుపత్రులపై అధిక ఆధారపడటం. తెలంగాణలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందితే సగటు వ్యయం ?72,561 వరకు వెళ్తోంది. నగర ప్రాంతాల్లో ఈ ఖర్చు మరింత పెరుగుతుంది. మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇదే చికిత్సకు సుమారు ?15,856 మాత్రమే ఖర్చవుతోంది. అంటే ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతం అయితే ప్రజలపై పడే భారాన్ని భారీగా తగ్గించవచ్చు. తెలంగాణలో అనారోగ్యంతో బాధపడిన వారిలో 35.8 శాతం మంది ప్రైవేట్ వైద్యసంస్థలను, 39.5 శాతం మంది ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించారు. పట్టణాల్లో ప్రైవేట్ వైపు మొగ్గు ఇంకా ఎక్కువగా కనిపిస్తోంది. దీని అర్థం ప్రజలు ప్రభుత్వ వైద్యంపై పూర్తిగా నమ్మకం కోల్పోలేదు; కానీ అవసరమైన చోట సరైన సదుపాయాలు లేకపోతే ప్రైవేట్ వైపు వెళ్లాల్సి వస్తోంది. ఇంకా ఒక ముఖ్యమైన అంశం---తెలంగాణలో 15 శాతం జనాభా 15 రోజుల వ్యవధిలో ఏదో ఒక అనారోగ్య సమస్యను ఎదుర్కొన్నట్లు తెలిపింది. దేశ సగటు 13.1 శాతం మాత్రమే. ఇది జీవనశైలి వ్యాధులు, కాలుష్యం, ఒత్తిడి, మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలు పెరుగుతున్న సంకేతంగా చూడాలి. ముఖ్యంగా హైదరాబాద్, పరిసర పట్టణాల్లో ఉద్యోగ జీవితం కారణంగా ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ప్రసూతి సేవల్లో కూడా తెలంగాణలో ప్రైవేట్ రంగ ప్రభావం ఎక్కువగానే ఉంది. రాష్ట్రంలో 56.3 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో, 43.6 శాతం ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగాయి. జాతీయ స్థాయిలో మాత్రం 64.2 శాతం ప్రసవాలు ప్రభుత్వ రంగంలో, 34.8 శాతం ప్రైవేట్ రంగంలో జరిగాయి. అంటే తెలంగాణలో గర్భిణీలు ప్రైవేట్ వైపు ఎక్కువగా వెళ్తున్నారు. దీనికి సేవా నాణ్యత కారణం కావచ్చు, కానీ ఖర్చు కూడా అధికమే. ఇప్పుడు మరో అత్యవసర అంశం---ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల ఆరోగ్య భద్రత. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల ప్రతినిధులతో ఆరోగ్య పథకం పై చర్చలు జరిపినట్లు సమాచారం. కానీ ఇప్పటివరకు స్పష్టమైన నిర్ణయం ప్రకటించి అమలు చేయలేదు. ఇది వేలాది కుటుంబాలకు అనిశ్చితిని కలిగిస్తోంది. సేవలో ఉన్న ఉద్యోగులు తమ జీవితకాలం ప్రభుత్వానికి సేవలందిస్తారు. పదవీ విరమణ తర్వాత ఎక్కువగా ఆరోగ్య సమస్యలు వచ్చే వయసులో సరైన ఆరోగ్య రక్షణ లేకపోవడం అన్యాయం. ప్రస్తుతం అనేక మంది పెన్షనర్లు ప్రైవేట్ ఆసుపత్రుల ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా క్యాష్‌లెస్ వైద్యం, ఎంపానెల్డ్ ఆసుపత్రులు, పారదర్శక రీయింబర్స్‌మెంట్ విధానం కోసం ఎదురు చూస్తున్నారు.

అందుకే తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఉద్యోగులు, పెన్షనర్ల కోసం సమగ్ర ఆరోగ్య పథకాన్ని ప్రకటించాలి. అందులో:

క్యాష్‌లెస్ చికిత్స సౌకర్యం

జిల్లాల వారీగా గుర్తింపు పొందిన ఆసుపత్రులు

వృద్ధులకు ప్రత్యేక చికిత్స ప్యాకేజీలు

ఆన్‌లైన్ క్లెయిమ్ వ్యవస్థ

కుటుంబ సభ్యులకు కూడా వర్తించే రక్షణ

అత్యవసర చికిత్సలకు తక్షణ అనుమతి

వంటి అంశాలు ఉండాలి. ఇక ప్రజల కోసం కూడా ప్రభుత్వం మూడు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. మొదట ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు,



(ఎస్ ఏం బాషా,ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్)

పరీక్షా పరికరాలు, మందులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలి. రెండవది ప్రైవేట్ ఆసుపత్రుల బిల్లింగ్‌పై కఠిన నియంత్రణ ఉండాలి. మూడవది ఆరోగ్యశ్రీ వంటి పథకాల పరిధిని విస్తరించి మధ్యతరగతిని కూడా కవర్ చేయాలి. మొత్తానికి తెలంగాణలో వైద్య సేవలు ఉన్నాయి, కానీ చవకగా లేవు. ప్రజలు చికిత్స పొందుతున్నారు, కానీ దాని కోసం అప్పులు చేస్తున్నారు. ఉద్యోగులు సేవలందిస్తున్నారు, కానీ రిటైర్ అయిన తర్వాత ఆరోగ్య భద్రత కోసం ఎదురుచూస్తున్నారు. నిజమైన సంక్షేమ రాష్ట్రం అంటే ఆసుపత్రులు కట్టడం మాత్రమే కాదు---ప్రతి కుటుంబం భయపడకుండా వైద్యం పొందే పరిస్థితి కల్పించడం. తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు అదే దిశగా త్వరిత నిర్ణయాలు తీసుకోవాలి.

## కులవివక్ష రహిత సమాజ నిర్మాణానికి

# కమిటీల బలోపేతం అవసరం

**-కులవివక్షత సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం నూతన కమిటీల నిర్మాణాలపై నాయకత్వం శ్రమించాలి**

**-ఆర్థిక సాంఘిక రాజకీయ సమానత్వం కోసం జరిగే పోరాటాలకు సిద్దం అవుదాం**

**-తిప్పారపు లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ఇంచార్జ్జి**



మల్కాజిగిరి,జూలై 27(ప్రజా కలం ప్రతినిధి)

స్థానిక మేడ్చల్ జిల్లా ఆల్వాల్ మండల కేంద్రంలో ఎంఎస్పి ఎంఆర్పిఎస్ మరియు అనుబంధ సంఘాల అత్యవసర జిల్లా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ మాదిగ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు ఎస్సీలను ప్రతి కులానికి తగ్గాలని మన చేసిన పోరాటంలో విజయం సాధించామని మన న్యాయమైన పోరాటంలో మన సంకల్పబలం నిరంతర శ్రమ మన జాతి చేపట్టిన ఐక్యత వివిధ సందర్భాల్లో మనం చెప్పిన శక్తి ప్రదర్శన వల్ల వర్గీకరణ సాధించడం జరిగిందన్నారు.కేవలం ఎస్సీ వర్గీకరణ అందుకున్న సాధన కోసం అయినప్పటికీ సమాజంలోని ప్రతి పేద కుటుంబానికి ఉపయోగపడే విధంగా ఎన్నో పోరాటాలు చేసి సమాజంలో అన్ని పేద వర్గాలకు రెండు రకాలైన ఫలాలు అందించామని కూడా జాతి సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని వారు పేర్కొన్నారు.

ఇందుకోసం జరిగే సంగ్రామానికి ముందుగా మనం చేసే ఈ నిర్మాణం గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు జరిగే తీరాలని అన్ని విభాగాలకు గ్రామ మండల స్థాయిలో నూతన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి నాయకులు అహర్నిశలు కష్టపడాలని ఆ కమిటీలు అన్ని విభాగాలకు ఉండేలా చూడాలని మనలో కలుపుకొని కలిసొచ్చే వర్గాలను వివిధ వర్గాల విముక్తి సైన్యానికి తీర్చిదిద్దడానికి అది సహకరిస్తుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జాతీయ నాయకులు కేశపాగ రాంచందర్ మాదిగ,జాతీయ కళామండలి నాయకులు ఎన్ వై అశోక్ మాదిగ,ఎంజెఫ్ రాష్ట్ర నాయకులూ మనోహర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులూ పంగ ప్రణయ్ మాదిగ, సీనియర్ నాయకులు బచ్చలికూర స్వామి మాదిగ,బంగారిగాళ్ల శంకర్ మాదిగ, రసమళ్ల యాదగిరి మాదిగ,సిల్వేరు శ్రీనివాస్ మాదిగ,విహెచ్పిఎస్ వినయ్,ఏసోబు బత్తిని శివ మాదిగ,పరశురామ్ మాదిగ,బాలనర్సింహా మాదిగ,అంజి మాదిగ , సంతోష్ ,సోషల్ మీడియా క్రాంతి,రమేష్ తదితరులు పాల్గొన్నారు

## దౌల్తాబాద్‌లో జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

### ఎస్సీ--ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.



దుబ్బాక ప్రజాకలం జూలై 27:

దౌల్తాబాద్ కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన సియుఆర్ఎల్ ఫిట్నెస్ జిమ్ను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ--ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, నేటి ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, ఫిట్నెస్‌తో పాటు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధునిక ఫిట్నెస్ కేంద్రాలు యువతలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. జిమ్ నిర్వాహకులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, జిమ్ నిర్వాహకులు, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాగేటమ్మ జాతరలో భక్తుల సందడి..

### తిరుమలాపూర్‌లో కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు.

దుబ్బాక ప్రజాకలం జూలై 27.

దౌల్తాబాద్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ రాగేటమ్మ జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ జాతరలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు జాతర శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పడాల రాములు, దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ బండారు లాలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, రాయపోల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాల దుర్గాప్రసాద్ ముదిరాజ్, మాచిన్‌పల్లి సర్పంచ్ బొక్కల నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్లు పడాల మల్లేష్, అన్నారెడ్డి సంపత్ రెడ్డి, ఇప్ప మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శులు పంచమి గణేష్, కోమటిరెడ్డి పద్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్, సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాసరావు, రైతన్న, దుబాషి భాస్కర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాల్ శేఖర్, డాకోళ్ల ఆంజనేయులు, తలారి నర్సింలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నిజామాబాద్ ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### - అదనపు కలెక్టర్ భుజంగరావు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 27:

ప్రజావాణి కార్యక్రమానికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించాలని



అదనపు కలెక్టర్ భుజంగరావు ఆదేశించారు. సోమవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా మొత్తం 166 ఫిర్యాదులు నమోదయ్యాయి. బాధితులు తమ సమస్యలపై అదనపు కలెక్టర్ భుజంగరావుతో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్నలకు అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రజావాణి అర్జీలను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో పెట్టకూడదని, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలన జరుపుతూ వేగంగా పరిష్కరించాలని అధికారులను కఠినంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఐఐటి, నీట్ ర్యాంకులు సాధించాలి

### - మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థులతో
### - తెలంగాణ చీఫ్ సెక్రెటరీ సంజయ్ జాజు
### - పాఠశాల మంచిగా నిర్వహిస్తున్నారని ప్రశంసలు




మహేశ్వరం, జూలై 27,(ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ సంజయ్ జాజు మహేశ్వరంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఆయనకు విద్యార్థులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అలాగే చీఫ్ సెక్రెటరీ తాను కూడా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పూల బోకే, మొక్క అందించి వారిని సంభ్రమాశ్చర్యాలకు గురిచేశారు. తర్వాత విద్యార్థులతో మాట్లాడుతూ... తరగతులు ఎలా జరుగుతన్నాయని, టీచర్లు పాఠాలు బాగా చెప్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ స్కూల్లో చదువుకుని ముఖ్యమంత్రి అయ్యారని, కాబట్టి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏది అనుకుంటే అది సాధించవచ్చని అన్నారు. జీవితంలో మంచి లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని చెప్తూ.. పలువురు విద్యార్థుల జీవిత లక్ష్యాలను అడిగి తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. తాను కూడా నలభై ఏళ్ల క్రితం తమ పాఠశాలకు వచ్చిన ఐఏఎస్ అధికారిని స్ఫూర్తిగా తీసుకొని ఐఏఎస్ సాధించానని చెప్పారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తోన్న ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో తప్పనిసరిగా ఐఐటి, నీట్ ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ర్యాంకులు సాధించే దిశగా విద్యార్థుల్లో ప్రేరణ కలిగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. తర్వాత ప్రిన్సిపాల్ గోపిని పాఠశాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలకు సంబంధించి ఏ అవసరాలు ఉన్నా అధికారులను లేదా తనను సంప్రదించాలని సూచించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. పాఠశాలను మంచిగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. చీఫ్ సెక్రటరీతో పాటు ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ సెక్రెటరీ కృష్ణ ఆదిత్య ఐఏఎస్, శశాంక ఐఏఎస్, డిఈఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ, ఎంఆర్ఓ, ఎంపిడిఓతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## రైతులు1962 కు ఫోన్ చేస్తే ఉచితంగా పశువు దగ్గరికి వచ్చి వైద్యం చేసే అవకాశం

### - రైతులు అంబులెన్స్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలి
### - అంబులెన్స్ కార్యనిర్వాక జిల్లాజిల్లా అధికారి శ్రీహరి
### - జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ సాహిదూ

మహేశ్వరం, జూలై 27,(ప్రజా కలం)

పశువులు అత్యవసర సమయంలో జబ్బులు పడినప్పుడు రైతులు1962 కు ఉచిత ఫోన్ చేస్తే ఉచితంగా అంబులెన్స్ సిబ్బంది పశువు దగ్గరికి వచ్చి వైద్యం చేసే అవకాశం ఉన్నందున ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని అంబులెన్స్ కార్యనిర్వాక జిల్లాజిల్లా అధికారి శ్రీహరి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ సాహిదూ కోరారు. వర్షాకాలంలో పశువులు వివిధ జబ్బులతో ఇబ్బంది పడుతూ ఆసుపత్రికి వెళ్లలేని స్థితిలో రైతులు అంబులెన్స్ కు ఫోన్ చేస్తే అంబులెన్స్ సిబ్బంది పశువుద్దకే వచ్చి ఉచితంగా మెడిసిన్ తో పాటు వైద్యం చేస్తారు. ఈ అంబులెసులు డాక్టర్ తో పాటు హెల్త్ అసిస్టెంట్ హెల్పర్ అంబులెన్స్ డ్రైవర్ ఉంటారు ఈ సౌకర్యాన్ని రైతులు ఉపయోగించుకోవాలని అంబులెన్స్ కార్యనిర్వాక జిల్లా అధికారి శ్రీహరి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ సాహిదూ తెలిపారు.

## నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువు ఈ నెల 31

### కమ్మర్‌పల్లి ఎంఈఓ నేర ఆంధ్రయ్య

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 27:

2027--28 విద్యా సంవత్సరానికి గానూ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 31వ తేదీతో ముగియనుందని కమ్మర్‌పల్లి మండల విద్యాధికారి (ఎంఈఓ) నేర ఆంధ్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు.



అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతూ.. ప్రస్తుతం 2026--27 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులని పేర్కొన్నారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో వ్యవహరించి, అర్హులైన ప్రతి ఒక్కరితో సమయానికి దరఖాస్తులు చేయించేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ఆంధ్రయ్య విజ్ఞప్తి చేశారు.

## గంజాయి ముఠాలపై 'ఈగల్ ఫోర్స్' ఉక్కుపాదం..

### స్మగ్లర్ల గుండెల్లో వణుకు.. ఏకంగా 7.7 టన్నుల గంజాయిని నలిపేసిన ఈగల్ ఫోర్స్!

### ఈగల్ ఫోర్స్ 'మెగా ఆపరేషన్'.. ఏడాదిలో 7.7 టన్నుల గంజాయి సీజ్!




నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) జూలై 27:

నిజామాబాద్ రాష్ట్రంలో గంజాయి,డ్రగ్స్ విక్రయాలు,అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ఈగల్ ఫోర్స్ పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతోంది. హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా విస్తరించిన గంజాయి సరఫరా నెట్‌వర్క్‌ను ఛేదించడమే లక్ష్యంగా కేంద్ర దర్యాప్తు సంస్థలు,పొరుగు రాష్ట్రాల పోలీసులతో కలిసి వరుసగా సంయుక్త ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో గత ఏడాది కాలంలో వివిధ రాష్ట్రాల సరిహద్దుల్లో చేపట్టిన దాడుల్లో దాదాపు 7 టన్నుల 700 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. గంజాయి అక్రమ రవాణాను మూలాల్లోనే అడ్డుకునేందుకు రాష్ట్ర ఈగల్ ఫోర్స్,కేంద్ర దర్యాప్తు సంస్థలైన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ), డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ)లతో పాటు ఆంధ్రప్రదేశ్,ఒడిశా, ఛత్తీస్‌గఢ్,మహారాష్ట్ర రాష్ట్రాల పోలీసు శాఖలతో సమన్వయంగా భారీ ఆపరేషన్లు నిర్వహిస్తోంది. సంయుక్త ఆపరేషన్లలో భాగంగా రాంచీలో ఎన్‌సీబీతో కలిసి నిర్వహించిన దాడుల్లో 500 కిలోల గంజాయి పట్టుబడింది. ఒడిశాలోని కోరాపుట్ సదర్ పోలీసులతో కలిసి చేపట్టిన ఆపరేషన్‌లో మరో 500 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్ సరిహద్దు ప్రాంతంలో నిర్వహించిన దాడుల్లో 500 కిలోలు, ఛత్తీస్‌గఢ్,మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో మరో 500 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సరఫరా గొలుసును పూర్తిగా విచ్ఛిన్నం చేయడమే ఈగల్ ఫోర్స్ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. గంజాయి,డ్రగ్స్‌కు డిమాండ్ తగ్గితేనే అక్రమ సరఫరాకు సమర్థవంతంగా అడ్డుకట్ట వేయవచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే మహారాష్ట్రలో గంజాయి విక్రయాలను గణనీయంగా తగ్గించడంలో విజయం సాధించినట్లు వెల్లడించారు. ఇదే తరహాలో రాష్ట్రాల మధ్య సమన్వయంతో మరిన్ని సంయుక్త ఆపరేషన్లు నిర్వహించి గంజాయి రవాణా నెట్‌వర్క్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

## స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

### బీజేవైఎం రాష్ట్ర నాయకులు ముయ్యాడ శివ కుమార్

మహేశ్వరం, జూలై 27,(ప్రజా కలం)

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, పేద విద్యార్థులను ఆదుకోవాలని బీజేపీ



యువ మోర్చా (బీజేవైఎం) రాష్ట్ర నాయకులు ముయ్యాడ శివ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తే పెండింగ్లో ఉన్న సుమారు రూ.10 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఫీజు రీయింబర్స్మెంట్ అందక అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని తెలి పారు. వారి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి దాదాపు మూడేండ్లు గడుస్తున్నా విద్యార్థుల సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం "డబ్బుంటేనే చదువు, లేకపోతే చదువు లేదు" అనే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆరోపించారు. ఇప్పటి వరకు పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని కూడా నియమించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. విద్యా వ్యవస్థను పటిష్టపరిచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## గీతంలో నృత్యానికి కొత్త అధ్యాయం..

### -గీతంలో నందిని రమణి సందడి..

### నృత్య వారసత్వంపై స్ఫూర్తిదాయక సందేశం..

పటాన్‌చేరు,జులై 27 (ప్రజా కలం) ప్రతినిధి

భారతీయ శాస్త్రీయ నృత్య వారసత్వాన్ని యువతకు చేరవేయాలనే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన నూతన నృత్య శిక్షణ కేంద్రాన్ని ప్రముఖ భరతనాట్య కళాకారిణి, కేంద్ర సంగీత నాటక



అకాడమీ అవార్డు గ్రహీత నందిని రమణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త విద్యార్థులకు నిర్వహించిన పరిచయ కార్యక్రమంలో నృత్యం,సంస్కృతి,సమాజం అంశంపై ఆమె ప్రసంగిస్తూ భారతీయ శాస్త్రీయ నృత్యం వ్యక్తిత్వ వికాసానికి సాంస్కృతిక విలువల పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రఖ్యాత నృత్య విదుషి టి. బాలసరస్వతితో తన అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ,పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ రచించిన బెహాగ్ రాగ జావళిని ప్రదర్శించి ఆకట్టుకున్నారు.నందిని రమణి సందర్శన విద్యార్థుల్లో భారతీయ శాస్త్రీయ నృత్యంపై మరింత అవగాహన,ఆసక్తిని పెంపొందించిందని లలిత, ప్రదర్శన కళల విభాగం తెలిపింది..

## ఎస్ఐఆర్‌కు వేగం.. జీఎంఆర్ పిలుపు..

### -సమయం ఆసన్నమైంది.. ఎస్ఐఆర్‌లో వేగం పెంచండి

### గూడెం మహిపాల్ రెడ్డి..



పటాన్‌చెరు, జులై 27 (ప్రజా కలం) ప్రతినిధి

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ వివరాలు నమోదు చేసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం ముత్తంగి డివిజన్ పరిధిలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో ముత్తంగి డివిజన్,ఇస్నాపూర్ మున్సిపాలిటీల బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

పటాన్‌చెరు నియోజకవర్గంలో ఆదివారం సాయంత్రం వరకు కేవలం 61.21 శాతం మాత్రమే నమోదు పూర్తైందని తెలిపారు. బూత్ స్థాయి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,నాయకులు ఇంటింటికి వెళ్లి నమోదు చేయించని ఓటర్లను కలుసుకుని అవగాహన కల్పించాలని సూచించారు. బీజేపీ,కాంగ్రెస్ ప్రభుత్వాల వల్ల బీఆర్ఎస్ కార్యకర్తల ఓట్లు తొలగించే అవకాశం ఉందని ఆరోపిస్తూ, ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితో ఎస్ఐఆర్‌లో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, శ్రీశైలం యాదవ్, పాండు, ఉపేందర్, శ్రీకాంత్,కుమార్ గౌడ్, శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, కొమరయ్య, రామకృష్ణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## కలాం ఆశయాలే యువతకు దిక్సూచి..

### -కలాం జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తి: గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, జులై 27 (ప్రజా కలం) ప్రతినిధి



భారత మాజీ రాష్ట్రపతి,క్షిపణి శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పటాన్‌చెరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ,సామాన్య కుటుంబం నుంచి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అధిరోహించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తి అని అన్నారు.కేజీ నుంచి పీజీ విద్యా ప్రాంగణంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహం విద్యార్థులకు నిరంతరం ప్రేరణగా నిలుస్తుందన్నారు.చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్,నర్రా బిక్షపతి, అశోక్,పృథ్వీరాజ్,వెంకటేష్, పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..

ప్రజా కలం
ప్రత్యేకం..

## సరదాగా మొదలై... వ్యసనంగా మారుతున్న

# మత్తు అలవాట్లు



- డ్రగ్స్ బారిన పడుతున్న యువత... ఆందోళనలో తల్లిదండ్రులు
- మత్తు మోజుతో నేరాల బాట పడుతున్న యువకులు
- సోషల్ మీడియా, స్నేహితుల ఒత్తిడే ప్రధాన కారణాలు
- వ్యసనాల వల్ల చీకటిలోకి యువత భవిష్యత్తు
- అవగాహనతోనే మత్తు మహమ్మారికి అడ్డుకట్ట
- తల్లిదండ్రుల పర్యవేక్షణతోనే పిల్లలకు రక్షణ
- కౌన్సెలింగ్, పునరావాసంతో కొత్త జీవితానికి అవకాశం
- విద్య, క్రీడలు, ఉపాధి వైపు యువత అడుగులు వేయాలి
- మత్తు పదార్థాలకు దూరంగా... ఆరోగ్యకరమైన జీవితానికి చేరువగా
- మత్తును వదిలి... లక్ష్యసాధన దిశగా యువత ముందుకు
- డ్రగ్స్‌కు చెక్... భవిష్యత్తుకు బంగారు బాట
- మత్తురహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరి బాధ్యత
- యువశక్తిని కాపాడుకుందాం... మత్తుకు దూరంగా ఉంచుదాం
- మత్తు మాయలో యువత... భవిష్యత్తు ప్రమాదంలో!

స్నేహితుల ప్రోత్సాహం, ఆసక్తి లేదా ఒక్కసారి ప్రయత్నిద్దామనే ఉద్దేశంతో మొదలయ్యే సిగరెట్, మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం క్రమంగా వ్యసనంగా మారుతోంది. ఈ అలవాట్లు యువత ఆరోగ్యంతో పాటు వారి చదువు, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అవగాహన, కుటుంబ సహకారం, సమాజ బాధ్యతతోనే ఈ మత్తు మహమ్మారికి అడ్డుకట్ట వేయవచ్చని సూచిస్తున్నారు.

దేశానికి యువశక్తి ఎంతో అవసరం... అలాంటి యువశక్తి బలాన్ని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులతో పాటు యువత తీసుకోవాల్సిన నిర్ణయాలను సూచిస్తూ “ప్రజాకలం” తెలుగు దిన పత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం.

**జగిత్యాల్ ప్రతినిధి జులై 27 (ప్రజాకలం)**

నేటి సమాజంలో యువతలో డ్రగ్స్, గంజాయి, మద్యం, సిగరెట్లు వంటి మత్తు పదార్థాల వినియోగం క్రమంగా పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సరదాగా లేదా స్నేహితుల ప్రేరణతో మొదలయ్యే ఈ అలవాట్లు క్రమంగా వ్యసనాలుగా మారి యువత ఆరోగ్యం, చదువు, ఉద్యోగం, కుటుంబ జీవితం, భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వ్యసనాలకు ప్రధాన



కారణాలు స్నేహితుల ఒత్తిడి, మానసిక ఆందోళనలు, ప్రేమ విఫలాలు, నిరుద్యోగం, సోషల్ మీడియా ప్రభావం, కుటుంబ సమస్యలు వంటి కారణాలతో కొందరు యువత మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవుతున్నారు. మొదట సిగరెట్ లేదా మద్యం నుంచి ప్రారంభమైన అలవాటు కొన్నిసార్లు గంజాయి, ఎల్ఎస్‌డీ, ఎండీఎంఏ, కొకైన్ వంటి అత్యంత ప్రమాదకర మాదకద్రవ్యాల వరకు చేరే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పెరుగుతున్న నేరాలు... విచ్ఛిన్నమవుతున్న కుటుంబాలు మత్తుకు బానిసైన యువతలో కోపం, నిరాశ,ఒంటరితనం, మానసిక అస్థిరత, ఆత్మహత్యా ఆలోచనలు పెరిగే ప్రమాదం ఉంది. వ్యసనం కోసం డబ్బు సమకూర్చుకునేందుకు కొందరు దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌లు, మోసాలు వంటి నేరాలకు పాల్పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దీనివల్ల కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి పిల్లల్లో అకస్మాత్తుగా ప్రవర్తనలో మార్పులు, చదువుపై ఆసక్తి





తగ్గడం, ఇంట్లో ఒంటరిగా ఉండడం, కొత్త అనుమానాస్పద స్నేహితులు, కళ్లు ఎర్రబడటం, ఆకలి–నిద్రలో మార్పులు, తరచూ డబ్బు అడగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వారితో మాట్లాడి అవసరమైతే నిపుణుల సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు.అవగాహనతోనే నివారణ మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు, విద్యాశాఖ సంయుక్తంగా గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.విద్యాసంస్థల్లో యాంటీ–డ్రగ్ క్లబ్‌లు ఏర్పాటు చేయడం, వ్యసనానికి గురైన వారికి కౌన్సెలింగ్, డీ–అడిక్షన్ కేంద్రాల ద్వారా చికిత్స, పునరావాసం కల్పించడం అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. యువతకు సందేశం యువత తమ సమయాన్ని విద్య, ఉపాధి, క్రీడలు, సంగీతం, పుస్తక పఠనం, సామాజిక సేవ వంటి సృజనాత్మక కార్యక్రమాలకు కేటాయించి లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలి. తాత్కాలిక ఆనందం కోసం మత్తును ఆశ్రయించడం జీవితాన్ని నాశనం చేసే ప్రమాదం ఉందని గుర్తుంచుకోవాలి.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

### - వ్యసన నిర్మూలనకు సమాజమంతా కలిసి పోరాడాలి: డాక్టర్ రాఘవేందర్ రావు

డ్రగ్స్, గంజాయి, మద్యం, సిగరెట్లు వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని, వీటి నిర్మూలనకు ఒక్క వ్యక్తి ప్రయత్నం సరిపోదని ఆరోగ్య సంరక్షణ విప్లవ వ్యవస్థాపకులు డాక్టర్ రాఘవేందర్ రావు (ఎంబీబీఎస్, ఎఫ్ఈఎం, డిప్లొమా ఇన్ డయాబెటాలజీ) అన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, యువజన సంఘాలు, కాలనీల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వ్యసన నిర్మూలనలో తల్లిదండ్రులు, అన్నదమ్ములు, కుటుంబ సభ్యులు, యువజన సంఘాలు, ఉపాధ్యాయులు, వైద్యులు, పోలీసులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవల వైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతి గ్రామం, ప్రతి కాలనీలో ప్రజల్లో చైతన్యం తీసుకురావడం సమాజం ఉమ్మడి బాధ్యత అని రాఘవేందర్ రావు స్పష్టం చేశారు.













Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# అన్నదాతల గోడు పట్టించుకోని ప్రభుత్వం

## మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి - కలెక్టరేట్ ముందు బీఆర్ఎస్ రైతు ధర్నా..కలెక్టర్‌కు వినతిపత్రం



పెద్దపల్లి,జూలై 27:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక,దుర్మార్గపు విధానాల వల్ల తెలంగాణలోని అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం రైతు సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు అందజేశారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మళ్ళీ 2014 ముందునాటి దుస్థితిని తలపిస్తోందని విమర్శించారు.గత యాసంగితో పోలిస్తే ఎరువుల బస్తాల ధరలను ఒక్కోదానిపై రూ. 350 నుండి రూ. 600 వరకు అదనంగా పెంచి మార్కెట్లో విక్రయిస్తున్నా అధికారులకు,ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు.మరోవైపు అప్రకటిత కరెంట్ కోతలు, విపరీతమైన లో-వోల్టేజ్ సమస్యల కారణంగా రైతుల మోటార్లు,ట్రాన్స్ఫార్మర్లు, స్టార్టర్లు కాలిపోయి వేల రూపాయల నష్టాన్ని చవిచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై,బ్యారేజీలపై తప్పుడు ప్రచారాలు చేస్తూ,రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయలేకనే కావాలనే కుట్రతో ప్రభుత్వం సాగునీటిని నిలిపివేసిందని ఆరోపించారు.కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ఆన్ చేసి వెంటనే సాగునీరు ఇవ్వాలని గత నెల రోజులుగా రైతుల పక్షాన పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదని దుయ్యబట్టారు.రైతులకు ఇచ్చిన పంట పెట్టుబడి సాయం,బోనసులు,రుణమాఫీ వంటి హామీలను గాలికొదిలేసి,నేరుగా అన్నదాతల పొట్ట కొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి ఎరువుల అదనపు ధరలను తగ్గించాలని,కరెంట్ కోతలను ఎత్తివేయాలని, వెంటనే సాగునీరు అందించి వ్యవసాయాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేనియెడల అన్నదాతల కడుపుమండి భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని,దానికి కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని దాసరి మనోహర్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో ఘనంగా విత్తన మేళా

## - ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన
## - రేపటి "రైతు నేస్తం" 100వ వారోత్సవంలో పాల్గొనాలని పిలుపు

జూలై 27 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట) వర్ధన్నపేట రైతు వేదికలో సోమవారం నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమం రైతుల విశేష స్పందన మధ్య ఘనంగా జరిగింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ విత్తనాలు, ఎరువుల డీలర్లు పెసర, కంది, మినుములు, బొబ్బర్లు తదితర పప్పుధాన్యాలతో పాటు వివిధ ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ప్రదర్శించి రైతులకు వాటి విశేషాలను వివరించారు. ఈ సందర్భంగా నరకుడు వెంకటయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ కంది, పెసర, అలసంద, మినుములు వంటి పప్పుధాన్యాలతో పాటు జొన్న, కొర్రలు, అండ్రు కొర్రలు, రాగులు, సజ్జలు వంటి చిరుధాన్యాలు, ఉలవలు, కుసుమ, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా రైతులు వర్షాభావ పరిస్థితులను అధిగమించవచ్చని వివరించారు. ఉద్యానవన శాఖ ద్వారా కూరగాయల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్, పోశాల వెంకన్న, ఎద్దు సత్యం, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు గుజ్జ సోమేశ్వరరావు, భూక్యా సంతోష్, తోటకూరి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, మండలంలోని పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ, జూలై 28 ఉదయం 9 గంటలకు వర్ధన్నపేట రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించే "రైతు నేస్తం" 100వ వారం కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొంటారని, మండలంలోని రైతులందరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని వీక్షించి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.




## విద్యార్థులు నాలుగేళ్ల విద్యా కాలాన్ని సద్వినియోగం చేసుకుని
# ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలి



ఎనగందుల వరదా రెడ్డి

హనుమకొండ జూలై 27 ప్రజా కలం ప్రతినిధి

ఎస్ఆర్ యూనివర్సిటీ,వరంగల్‌లో నూతనంగా చేరిన మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు స్వాగతం పలుకుతూ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. విద్యార్థుల ఉన్నత విద్యా ప్రయాణానికి శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమంలో 5,000 మందికి పైగా విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఎస్ఆర్ యూనివర్సిటీ ఛాన్సలర్, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఎనగందుల వరదా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దీపక్ గార్గ్,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.వి.రమణారావు,ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.మహేష్, డీన్-ఆపరేషన్స్ అండ్ గ్రోత్ ప్రొఫెసర్ ఆర్.అర్చనా రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

యూనివర్సిటీ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తరిస్తున్న ప్రస్థానానికి ప్రతీకగా,ఈ నూతన విద్యార్థుల బృందంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలతో పాటు దేశంలోని 20కి పైగా రాష్ట్రాలు,పలు విదేశాలకు చెందిన విద్యార్థులు ఉన్నారు.విద్యార్థులు,తల్లిదండ్రులను ఉద్దేశించి ఛాన్సలర్ ఎనగందుల వరదా రెడ్డి మాట్లాడుతూ.. యూనివర్సిటీలో గడిపే నాలుగేళ్లు విద్యార్థుల భవిష్యత్తు, కెరీర్, జీవితాన్ని తీర్చిదిద్దడంలో అత్యంత కీలకమైనవని అన్నారు.ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని,క్రమశిక్షణ, సమయపాలన,క్రమబద్ధత పాటిస్తూ విద్యా,సహపాఠ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు.వేగంగా మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవడంతో పాటు,వృత్తి రంగంలో మారుతున్న అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.విద్యతో విద్యార్థుల్లో నేర్చుకోవడం,నిర్ణయాలు తీసుకోవడం,వ్యక్తిగత అభివృద్ధి వంటి అంశాల్లో మరింత బాధ్యత పెరుగుతుందని ఆయన అన్నారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ,సరైన నిర్ణయాలు తీసుకుని తమ లక్ష్యాలపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లలతో నాణ్యమైన సమయాన్ని గడుపుతూ,వారితో స్వేచ్ఛగా మాట్లాడి, స్నేహపూర్వకమైన, సహాయకరమైన సంబంధాన్ని కొనసాగించాలని కోరారు.విద్యార్థుల సంక్షేమానికి యూనివర్సిటీ కట్టుబడి ఉందని పేర్కొంటూ, తమ నాలుగేళ్ల విద్యా కాలాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దీపక్ గార్గ్ మాట్లాడుతూ,యూనివర్సిటీలో లభించే స్వేచ్ఛ,అవకాశాలు, వనరులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తమకంటూ ప్రత్యేకమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.ఆసక్తి, ప్రశ్నించే తత్వంతో కూడిన అభ్యాసానికి ప్రాధాన్యత ఇవ్వాలని,తమ సౌకర్య పరిధి నుంచి బయటకు వచ్చి కొత్త అవకాశాలను అన్వేషించాలని అన్నారు. సహకారం, తోటి విద్యార్థుల నుంచి నేర్చుకోవడం, మంచి సంబంధాలను ఏర్పరచుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.తరగతి గదిలో చురుకుగా పాల్గొని, అధ్యాపకులను సందేహాలు నివృత్తి చేసుకుంటూ,చర్చల్లో పాల్గొంటూ నేర్చుకోవాలని సూచించారు.యూనివర్సిటీలోని పరిశోధనా వాతావరణం, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అధునాతన ప్రయోగశాలలు, ఇతర విద్యా వనరులను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు.

ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. మహేష్ ఎస్ఆర్ యూనివర్సిటీ సాధించిన విద్యా విజయాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన విద్యా వ్యవస్థను వివరించారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో భారతదేశంలోని టాప్-100 ఇంజినీరింగ్ సంస్థల్లో యూనివర్సిటీ నిరంతరం స్థానం పొందుతోందని, ఎన్ఐఆర్ఎఫ్ 2025లో ఇంజినీరింగ్ విభాగంలో 91వ ర్యాంక్ సాధించిందని తెలిపారు. అలాగే THE World University Rankings 2026లో ప్రపంచవ్యాప్తంగా 801-1000 బ్యాండ్‌లో, భారతదేశంలో 28వ స్థానంలో, UI GreenMetric World University Rankings 2025లో ప్రపంచవ్యాప్తంగా 585వ స్థానంలో నిలిచినట్లు వివరించారు.అదేవిధంగా బి.ఎస్సి.(ఆనర్స్) అగ్రికల్చర్ ప్రోగ్రామ్,స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు లభించిన ICAR గుర్తింపు, అలాగే 170కి పైగా స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేసిన SRiX విజయాలను ఆయన వివరించారు. విద్యార్థులు తమ బలహీనతలను అధిగమించి, టీమ్‌వర్క్, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని,ఇంటర్న్‌షిప్‌లు,సర్టిఫికేషన్ కోర్సులను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు.పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను వాస్తవ ప్రపంచ అనువర్తనాలతో అనుసంధానం చేసుకోవాలని కోరారు.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.వి.రమణారావు మాట్లాడుతూ, నాణ్యమైన విద్య, విద్యార్థుల సంక్షేమం, భద్రత, సమగ్ర అభివృద్ధికి యూనివర్సిటీ కట్టుబడి ఉందని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యా వాతావరణం, వసతి సౌకర్యాలు, క్రీడలు, వెల్‌నెస్ సదుపాయాలు, మెంటరింగ్, కౌన్సెలింగ్ వ్యవస్థలను వివరించారు. ర్యాగింగ్, క్రమశిక్షణా రాహిత్యంపై యూనివర్సిటీ జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తుందని స్పష్టం చేస్తూ, విద్యార్థులకు సురక్షితమైన, సహాయకరమైన క్యాంపస్ వాతావరణం అందిస్తామని తెలిపారు.డీన్--ఆపరేషన్స్ అండ్ గ్రోత్ ప్రొఫెసర్ ఆర్. అర్చనా రెడ్డి మాట్లాడుతూ, కెరీర్, ఉన్నత విద్య, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వైపు విద్యార్థులను ప్రోత్సహించేందుకు యూనివర్సిటీ అందిస్తున్న సమగ్ర సహాయక వ్యవస్థలను వివరించారు. 2026లో పట్టభద్రులైన విద్యార్థుల బ్యాచ్ 1,500కి పైగా ఇంటర్న్‌షిప్‌లు, 1,530 ప్లేస్‌మెంట్ ఆఫర్లు సాధించిందని, ఇందులో అమెజాన్ నుంచి అత్యధికంగా 44 లక్షల వార్షిక వేతన ప్యాకేజీ లభించిందని తెలిపారు. అగ్రికల్చర్ విభాగంలో 100 శాతం ప్లేస్‌మెంట్స్ సాధించినట్లు పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్, ఆప్టిట్యూడ్, కమ్యూనికేషన్ ట్రైనింగ్, అసెస్‌మెంట్స్, సర్టిఫికేషన్లు, కంపెనీ ఆధారిత శిక్షణ, మాక్ ఇంటర్వ్యూల ద్వారా విద్యార్థులకు సమగ్ర ప్లేస్‌మెంట్ శిక్షణ అందిస్తున్నట్లు ఆమె వివరించారు. 2027లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేయనున్న విద్యార్థులు ఇప్పటికే ూవతీజఱఅఎవచీశీఒ,చాస్త్రశీఖ వంటి సంస్థల్లో ఇంటర్న్‌షిప్‌లు సాధించారని, వారికి గరిష్ఠంగా 89,000 వరకు స్టైపెండ్ లభిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమం ముగింపులో డీన్-అకడమిక్స్ ప్రొఫెసర్ ఎ. శ్రీనివాస్ ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఇండక్షన్ ప్రోగ్రామ్ షెడ్యూల్‌ను వివరించారు.ఓరియంటేషన్ కార్యక్రమంలో ఎస్ఆర్ యూనివర్సిటీని ఎంచుకోవడంపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను పంచుకోగా, నూతన విద్యార్థులు తమ విద్యా ప్రయాణాన్ని ప్రారంభించేందుకు ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన గైడెడ్ క్యాంపస్ టూర్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు యూనివర్సిటీలోని అధునాతన మౌలిక సదుపాయాలు, విద్యా సౌకర్యాలు, అభ్యాస వాతావరణాన్ని సందర్శించారు. విద్యార్థులు, యూనివర్సిటీ, తల్లిదండ్రుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తూ కార్యక్రమం సానుకూల, స్ఫూర్తిదాయక వాతావరణంలో ముగిసింది. విద్య, ఆవిష్కరణలు, వ్యక్తిగత అభివృద్ధి, వృత్తిపరమైన ప్రగతి, బాధ్యతాయుతమైన పౌరసత్వం లక్ష్యాలుగా విద్యార్థుల భవిష్యత్తు విద్యా ప్రయాణానికి ఈ కార్యక్రమం చక్కటి నాంది పలికింది.

# ప్రతి ఫిర్యాదుకు త్వరితగతిన న్యాయం

## గ్రీవెన్స్ డేలో 24 మంది అర్జీదారుల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
## బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు



జగిత్యాల్ ప్రతినిధి జూలై 27 (ప్రజాకలం)

జిల్లా ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంతో పాటు బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 24 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను వివరంగా తెలుసుకుని సంబంధిత పత్రాలను పరిశీలించారు. ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా పోలీసు శాఖ ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు కట్టుబడి ఉందని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.

# కోరుట్ల టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా డాక్టర్ రఘు నియామకం

## అధికారిక నియామక పత్రం విడుదల చేసిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 27 (ప్రజా కలం): తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జిగా డాక్టర్ రఘును పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించారు. ఈ మేరకు సోమవారం అధికారిక నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఇటీవల కోరుట్లలో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభలో డాక్టర్ రఘు తన అనుచరులతో కలిసి తెలంగాణ రక్షణ సేనలో చేరిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, డాక్టర్ రఘు చేరికతో పార్టీకి మరింత బలం చేకూరిందని పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి, రాబోయే ఎన్నికల్లో డాక్టర్ రఘును అసెంబ్లీకి పంపేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. డాక్టర్ రఘును కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించడం ద్వారా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై ఉద్యమాలకు, పార్టీ విస్తరణకు వేగం పెరుగుతుందని పార్టీ నాయకులు తెలిపారు. కాగా డాక్టర్ రఘు నియామకంపై పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేశారు.

# లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి,జూలై 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) గర్భంలోని శిశువు లింగాన్ని స్కానింగ్ ద్వారా వెల్లడించడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రీ-కన్సెప్షన్ అండ్ ప్రీ-నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ జిల్లా సలహా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని సంబంధిత వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని,గర్భంలోని శిశువు లింగాన్ని వెల్లడించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.స్కానింగ్ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి చట్ట ఉల్లంఘనలకు అవకాశం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో సహజ ప్రసవాలను మరింతగా ప్రోత్సహించాలని,అనవసర సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించే దిశగా వైద్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.గర్భిణులు,వారి కుటుంబ సభ్యులకు సహజ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.పీసీపీఎన్‌డీటీ చట్టం అమలులో భాగంగా ప్రతి స్కానింగ్‌కు సంబంధించిన ఎఫ్-ఫారం ను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.స్కానింగ్ కేంద్రాల కొత్త నమోదులు,లైసెన్స్ పునరుద్ధరణలు నిబంధనల ప్రకారం పూర్తిగా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.స్కానింగ్ కేంద్రాల నిర్వహణలో అన్ని నిబంధనలు పాటించేలా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని,గర్భిణుల సంక్షేమం,తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి డా.పవిత్ర,ప్రోగ్రాం అధికారి లక్ష్మీ భవాని,డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.శ్రీరాములు సంబంధిత ఎన్ఐ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు,వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి జూలై 27 ప్రజా కలం ప్రతినిధి చొప్పదండి మండల కేంద్రంలోని స్థానిక ఎస్ఆర్ ఆర్ ఫంక్షన్ హాలులో సోమవారం చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్ పాలకవర్గ ఆశీర్వాద సభ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి చొప్పదండి శాసన సభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, నూతనంగా ఏర్పాటైన పాలకవర్గం రైతుల పట్ల నిబద్ధతతో పనిచేస్తూ వారిలో విశ్వాసం కలిగించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని సింగిల్ విండో ద్వారా రైతులకు అందే ఎరువులు, విత్తనాలు, పంట ఋణాల పంపిణీని మరింత సులభతరం చేయడంపై నూతన కమిటీ ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఈ సొసైటీ దేశానికే ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, సింగిల్ విండో ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ నిజానపురం చందు, మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, పలు గ్రామాల సర్పంచులు ,ప్రజాప్రతినిధులు రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇంద్రసేన యూత్ నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం

## అమ్మల పవన్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 27 (ప్రజా కలం) మెట్‌పల్లిలోని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ఇంద్రసేన యూత్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అమ్మల పవన్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ, యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. అమ్మల పవన్ తన పదవిలో విజయవంతంగా పనిచేసి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషర్‌మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జాఫర్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెరుకు సమ్మయ్య, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబుద్దీన్ పాషా,మల్లాపూర్ మండల మాజీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, అశోక్ యాదవ్, దామ రాజేశ్, ఎట్టెం మల్లేశ్, బైండ్ల శ్రీకాంత్, మొగిలి రాజేందర్, చిలువేరి గంగాధర్, కోరే రాజ్‌కుమార్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.